తీన్మార్
తెలుగు దినపత్రిక

## వ్యవసాయదారులకు వధువులు కరువు !

తమ కులాలకు చెందిన అమ్మాయిలను చేసుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేసి వయసు పెరిగిపోయి ఇక పెళ్లి జరగదేమో అని సందిగ్ధంలో పడిన వారు ఈ తరహా వివాహాలకు సిద్ధమవుతున్నారు. తమ ప్రాంతంలోని దిగువ కులాల అమ్మాయిలను చేసుకోవడానికి కుల హెూదా అడ్డువచ్చి దూర ప్రాంతాల అమ్మాయిలను చేసుకుంటున్నారు. వ్యవసాయం మీద ప్రధానంగా ఆధారపడిన కుటుంబాలకు తమ అమ్మాయిలను ఇచ్చేందుకు తల్లిదండ్రులు ఇష్టపడడంలేదు. అనేక దశాబ్దాలుగా పంటలు పండకపోవడం, ఒకవేళ పండినా గిట్టుబాటు కాకపోవడం, అప్పులు పెరిగిపోవడం, ఎక్కువ సమయం కాయకష్టం చేయాల్సి వుండడంతో వీరికి అమ్మాయిలను ఇవ్వడానికి తల్లిదండ్రులు అయిష్టత చూపుతున్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారిని వివాహం చేసుకోవడానికి అమ్మాయిల్లో తీవ్రమైన నిరాసక్తత వుంది. అనంతపురం జిల్లా లోని మిడుతూరు గ్రామంలో జరిగిన ఓ వివాహంలో పెళ్లి కుమారునికి కన్నడం రాదు. పెళ్లి కూతురికి తెలుగు రాదు. వారిద్దరికీ పెద్దల సమక్షంలో వివాహం అయ్యింది. గుత్తి మండలంలోని ఒక గ్రామంలోని రాముడు (పేరు మార్చబడింది) అనే రైతుకు తొమ్మిది ఎకరాల చినీ తోట వుంది. ఒక్కడే కుమారుడు. పదో తరగతి వరకు చదువుకున్నాడు. ఏ అలవాట్లు లేవు. 32 సంవత్సరాల వయసు వచ్చినా పెళ్లి కాలేదు. మొదట్లో తమ కులం అమ్మాయి కోసం వెతికి చూశారు. చివరకు ఏ కులమైనా పర్వాలేదు అనుకున్నారు. చిట్టచివరకు కర్ణాటక లోని గుల్బర్గా ప్రాంతానికి వెళ్లి పెళ్లి చేసుకున్నారు. ఇతర రాష్ట్రాల నుండే కాదు, మన రాష్ట్రంలోని శ్రీకాకుళం, తెలంగాణ లోని అదిలాబాద్ లాంటి సుదూర జిల్లాల అమ్మాయిలతో పెళ్ళిళ్లు జరుగుతున్నాయి. ఇలా ఒకటి కాదు రెండు కాదు, అనంతపురం జిల్లాలో పరిశీలించిన ఏడు మండలాల్లో గత రెండు సంవత్సరాల్లో సుమారు ఈ తరహా వివాహాలు 600 పైగా జరిగాయి. రాష్ట్రంలో వేల సంఖ్యలో జరుగుతున్నాయి. పురుషుల కంటే స్త్రీలు తక్కువ వున్న హర్యానా, పంజాబ్, బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలతో పాటు మన రాష్ట్రంలో కోస్తా ప్రాంతాల్లో కూడా ఈ తరహా పెళ్లిళ్లు గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్నాయి. కాని లింగ నిష్పత్తి చాలా రాష్ట్రాలతో పోలిస్తే మెరుగ్గా వుందని లెక్కలు చెబుతున్న ఆంధ్ర ప్రదేశ్‌లో పొరుగు రాష్ట్రాలు, సుదూర జిల్లాలకు చెందిన అమ్మాయిలను ఎందుకు చేసుకుంటున్నారు? సాధారణంగా జరిగే పెళ్లిళ్ల లాంటివి కాదు ఇవి. లక్షల రూపాయలను పెళ్లిళ్ల బ్రోకర్లకు, అమ్మాయిల తల్లిదండ్రులకు అప్పచెప్పి ఇరుపక్షాల పెద్దలు అంగీకరించి చేసుకుంటున్న వివాహాలు. అన్నిటికంటే దారుణం అబ్బాయిల కంటే అమ్మాయిల వయసు 15 నుండి 20 సంవత్సరాలు తక్కువగా వుండడం. ఇలాంటి వివాహాలు ఎందుకు జరుగుతున్నాయి ? పొరుగు రాష్ట్రాల నుండి, ఇతర జిల్లాల నుండి పెళ్లికూతుళ్లను తెచ్చుకుంటున్న అబ్బాయిల కుటుంబాల్లో ఎక్కువ భాగం అగ్రకులాలకు చెందిన వారు వుంటున్నారు. దీనికి ముఖ్య కారణం ఈ పెళ్లిళ్లకు సిద్ధపడుతున్న అబ్బాయిల్లో ఎక్కువమంది మధ్యలోనే చదువులు నిలిపేసి, వ్యవసాయం మీద ఆధారపడి గ్రామాల్లోనే వుంటున్నారు. కుటుంబాల్లో కుల కట్టుబాట్లు, పెత్తందారీ లక్షణాలు పుష్కలంగా వుండి...తమ కులాలకు చెందిన అమ్మాయిలను చేసుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేసి వయసు పెరిగి ఇక పెళ్లి జరగదేమో అని సందిగ్ధంలో పడిన వారు ఈ తరహా వివాహాలకు సిద్ధమవుతున్నారు. తమ ప్రాంతంలోని దిగువ కులాల అమ్మాయిలను చేసుకోవడానికి కుల హెూదా అడ్డువచ్చి దూర ప్రాంతాల అమ్మాయిలను చేసుకుంటున్నారు. వ్యవసాయం మీద ప్రధానంగా ఆధారపడిన కుటుంబాలకు తమ అమ్మాయిలను ఇచ్చేందుకు తల్లిదండ్రులు ఇష్టపడడంలేదు. అనేక దశాబ్దాలుగా పంటలు పండకపోవడం, ఒకవేళ పండినా గిట్టుబాటు కాకపోవడం, అప్పులు పెరిగిపోవడం, ఎక్కువ సమయం కాయకష్టం చేయాల్సి వుండడంతో వీరికి అమ్మాయిలను ఇవ్వడానికి తల్లిదండ్రులు అయిష్టత చూపుతున్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందినవారిని వివాహం చేసుకోవడానికి అమ్మాయిల్లో తీవ్రమైన నిరాసక్తత వుంది. ఒకనాడు ఎంతో గౌరవప్రదమైన వృత్తిగా కీర్తించబడి, కోట్లాది మందికి అన్నం పెట్టిన వ్యవసాయదారునికి వధువు దొరకని పరిస్థితి ఎందుకు వచ్చింది ? ఈ తరహా వివాహాలకు అమ్మాయిలు, అమ్మాయిల కుటుంబాలు ఎందుకు అంగీకరిస్తున్నాయి. ఈ కుటుంబాలు కూడా వ్యవసాయం మీద ఆధారపడినవే. ఈ కుటుంబాల పేదరికం అమ్మాయిలకు శాపంగా మారింది. ఇతర రాష్ట్రాలు లేదా సుదూర జిల్లాల నుండి చేసుకుంటున్న అమ్మాయిల్లో ఎక్కువ మంది కర్ణాటక లోని గుల్బర్గా, మంగళూరు, మన రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, తెలంగాణ లోని అదిలాబాద్ వారు వుంటున్నారు. ఈ ప్రాంతాలు వ్యవసాయం మీద ఆధారపడి శతాబ్దాలుగా వెనుకబడి వుండడం, సామాజిక వెనుకబాటు, పేదరికం, నిరక్షరాస్యత, గ్రామాల్లో సరైన పనులు దొరకకపోవడం వీటికి తోడు ఆడపిల్లల పట్ల వున్న వివక్ష ఈ రకమైన పెళ్లిళ్లకు ప్రధాన కారణాలు. ఈ పెళ్లిళ్లు చేసుకుంటున్న అమ్మాయిల్లో అత్యధికమంది వెనుకబడిన కులాలకు చెందిన మైనర్ అమ్మాయిలు కావడం విషాదం. పేదరికం, లింగ వివక్షకు తోడు సామాజిక సమస్యలు కూడా ఇందుకు కారణమౌతున్నాయి. ఈ తరహా వివాహాలకు మూలాలు వ్యవసాయ సంక్షోభంలో, భూస్వామ్య భావజాలంలో వున్నాయి. వ్యవసాయం మీద ప్రధానంగా ఆధారపడిన భారతదేశం నేడు తీవ్రమైన వ్యవసాయ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. పెట్టుబడిదారీ వ్యవసాయ పద్ధతులు పెరిగే కొద్ది చిన్న, సన్నకారు రైతులు ఈ సంక్షోభంలో మరింతగా కూరకుపోతున్నారు. కొన్ని దశాబ్దాల క్రితం వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, పరికరాలు సాగుదార్ల స్వంతం లేదా ఆ గ్రామంలోనే పొరుగువారి నుండి సహాయం తీసుకునే సౌలభ్యం వుండేది. ప్రభుత్వ, సహకార బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా రుణ సదుపాయం వుండేది. ప్రభుత్వం మార్కెట్ యార్డ్స్, ఇతర కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల పంటలు సేకరిస్తుండడంతో కొంతమేరకైనా గిట్టుబాటు ధర దక్కేది. 1991 తరువాత ఈ పరిస్థితులన్నీ వేగంగా మారాయి. వ్యవసాయానికి కీలకమైన విత్తనాలు కార్పొరేట్ కంపెనీల చేతుల్లోకి వెళ్లాయి.

## రైతులకి చేసిన రుణమాఫీ వివరాలు విడుదల



చిట్యాల,ఆగష్టు 30(తీన్మార్ న్యూస్): రైతుకి రుణమాఫీ ప్రక్రియలో భాగంగా గత కొన్ని రోజులుగా అనగా ఆగస్టు మూడు 2023 మొదలుకొని ఈరోజు వరకు చిట్యాల మండలంలో వివిధ బ్యాంకులలో రుణమాఫీ డబ్బులు రైతు అకౌంట్లు లలో జమ అవుతున్నామని ఇప్పటివరకు ప్రవేట్ బ్యాంకులకు సంబంధించిన బ్రాంచ్ లలో అనగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, గ్రామీణ వికాస్ బ్యాంక్ మరియు ఆంధ్ర బ్యాంక్ లలో 2148 రైతులకు 11.94 కోట్లు జమ అయినట్లు, చిట్యాల మండలంలోని గుండ్రంపల్లి వెలిమినేడు చిట్యాల సహకార పరపతి సంఘాలలో 345 మంది రైతులకు 1.72 కోట్లు రుణమాఫీ డబ్బులు జమ చేయబడ్డాయని తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు గుండ్రంపల్లిలోని గ్రామీణ వికాస్ బ్యాంకులో రైతు రుణమాఫీ వివరాలను బ్రాంచ్ మేనేజర్ సహకారంతో పరిశీలించారు.

గుండ్రంపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి వీణ కుమారి ఈ పరిశీలనలో పాల్గొన్నారు. ఈ సందర్భంలో వ్యవసాయ అధికారి గిరిబాబు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రుణమాఫీ పొందిన రైతులందరూ కూడా తమ వివరాలను తమ తమ రైతు వేదికలలోని ఏఈఓ లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలియజేశారు. రుణమాఫీ కింద రైతులందరూ వెంటనే తమ బ్యాంకులను సంప్రదించి తమ క్రాప్ లోన్ లను రెన్యూవల్ చెసుకోవడం కానీ కొత్త రుణాలను పొందడం కానీ చేసుకోవాలని సూచించారు. అలాగే మండల అధికారి బ్యాంక్ అధికారులతో మాట్లాడుతూ రుణమాఫీ డబ్బులు రైతు ఖాతాలో జమ కావడం జరిగినది కావున వెంటనే రైతులకు రెన్యువల్ మరియు కొత్త లోన్లను ఇవ్వాలని తద్వారా రైతు చేతుల్లోకి డబ్బులు చేరేటట్టుగా చేసి రైతుని బలోపేతం చేయాలని కోరారు.

సందర్భంగా మండల వ్యవసాయ అధికారి గిరి బాబు బ్యాంక్ అధికారులతో మాట్లాడుతూ రెన్యువల్స్ మరియు కొత్త లోన్ల ప్రక్రియను వేగవంతం చేయడానికి వ్యవసాయ శాఖ కృషి చేస్తారని మరియు రోజు వారిగా వ్యవసాయ విస్తరణ అధికారులు రుణమాఫీ పొందిన రైతులను గుర్తించి వారిని తదితర బ్యాంకులకు పంపించి రెన్యువల్ మరియు కొత్త లోన్లను ప్రక్రియ లో పాల్గొంటారని, కావున బ్యాంకు అధికారులు సహకరించి వెంటనే రైతులకు రెన్యువల్ మరి కొత్త లోన్ ఇవ్వవలసిందిగా మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు కోరారు.

## మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డివైఎఫ్ఐ వినతి

### ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డివైఎఫ్ఐ వినతి




హన్మకొండ, ఆగస్టు 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 22 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ హన్మకొండ కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ సి,హెచ్. మహేందర్ జీ కి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి దొగ్గేల తిరుపతి మాట్లాడారు. రాష్ట్రంలోని 22 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయని, విద్యాశాఖ 9,370 ఖాళీగా ఉన్నాయని గుర్తించిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి 13,086 భర్తీ చేస్తామని, విద్యాశాఖామంత్రి 6,612 డిఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని, ప్రకటించిందని, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ 18,588 ఖాళీగా ఉన్నాయని పార్లమెంట్ లో ప్రకటించారని, రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటివరకు ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయో స్పష్టత లేకుండా పోయిందని, బిఆర్ఎస్ ప్రభుత్వం అసమర్ధత వల్లే ఇప్పటివరకు డీఎస్సీ వేయలేక పోయిందని, చాలామంది బిఈడి ,టిటిసి పూర్తిచేసుకుని, ప్రభుత్వం నిర్వహించిన టెట్ పరీక్షల్లో క్వాలిఫై ఎదురు చూస్తూ ఉంటే, ప్రభుత్వం మాత్రం ప్రకటనల పేరుతో కాలయాపన చేస్తుంది, నిరుద్యోగులకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వడం లేదని, మరోసారి నిరుద్యోగులను మోసం చేసేందుకే ప్రభుత్వం ఉద్యోగ ప్రకటనలు చేస్తుందని, బిఆర్ఎస్ ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలను యువత నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక కూడా డీఎస్సీని వేయకపోవడం అంటే అభ్యర్థులను మోసం చేసినట్లేనని అన్నారు, మరోసారి ఎన్నికల్లో గెలిచేందుకు కోసమే డీఎస్సీ ప్రకటన చేస్తుందని, నిరుద్యోగుల పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే మెగా డీఎస్సీని ప్రకటించి రాష్ట్రంలో ఉన్న 22 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, జిల్లా నాయకులు అనిల్, మాటూరి సతీష్, కుర్ర హర్ష, అనిల్, లు పాల్గొన్నారు.

## కక్కిరేణి గ్రామంలో గల ప్రైమరీ స్కూల్ కి ప్రింటర్ బహుకరణ







భువనగిరి జిల్లా ప్రతినిధి, ఆగష్టు 40(తీన్మార్ న్యూస్): బెస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలో భాగంగా సొసైటీ గౌరవ సలహాదారులు పికె మెహర్ అమెరికా నివాసి పివిపి రావు జ్ఞాపకార్థంగా రూ.24000/- రూపాయల విలువగల ప్రింటర్ ను ప్రైమరీ స్కూల్ కు బహుకరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారు కూడా ఆధునిక పరిజ్ఞానంలో రానించాలని ఆకాంక్ష తో గతంలో బెస్ట్ సేవా సొసైటీ వారిచే ప్రొజెక్టర్, సిస్టమ్ ఏర్పాటు చేయనైనది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.కనకసేన మాట్లాడుతూ స్వస్థలం వదిలి హైదరాబాద్ స్థిరపడిన వైఆర్ బాబు ఆధ్వర్యంలో అందించిన ఈ సహకారం పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, అన్ని వేళల కక్కిరేణి గ్రామంలో గల పాఠశాలకు పలురకాలుగా ఆదుకోనుచున్నా బెస్ట్ సేవా సొసైటీ వ్యవస్థాపకులు బుక్కా ఈశ్వరయ్య ను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్ట కృష్ణ రెడ్డి ప్రసంగిస్తూ బుక్కా ఈశ్వరయ్య గ్రామంలో సేవాకార్యక్రమాలు చేయడం ఆనందదాయకం, కరోనా సమయంలో కూడా చాలా సహాయం చేశారని యాభై సంవత్సరాల క్రితం ఊరినుండి వెళ్ళి పోయినా జన్మనిచ్చిన గ్రామం పై మమకారంతో సేవలందిండం మా అదృష్టం అన్నారు. బెస్ట్ సేవా సొసైటీ ఆర్గనైజర్ వేముల సైదులు ప్రసంగిస్తూ గ్రామంలో ఐక్యత పెంపొందించే దిశగా యువత నడవాడితనే ఇతర ప్రాంతలో స్థిర పడిన గ్రామవాసులకు గ్రామం పై మమకారం పెరుగుతుందని తద్వారా గ్రామ అభివృద్ది కి సహాయం సహకారాలు అందుతాయని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.గణేష్, పి.గోపాల్ రెడ్డి, వి.యోగి భాలి, భార్గవి, మల్లిక, ఈదులకంటి శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మిళ్ళ లో లెప్రసి సర్వే

### – టిబి సూపర్ వైజర్ జయప్రకాష్







రాజోలి, ఆగష్టు 30(తీన్మార్ న్యూస్): జాతీయ కుష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమం లో భాగంగా రాజోలి మండలం లోని తుమ్మిల్ల గ్రామం లో లెప్రసి సర్వే చేశారు. ఈ సందర్భంగా రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ జయప్రకాష్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగి కుష్ఠ వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించడానికి ఇంటింటికీ తిరిగి లెప్రసి సర్వే చేశామని చెప్పారు. స్పర్శ లేని మచ్చలు, ఎర్రని రాగి రంగుల మచ్చలు, గోధుమ రంగు గల మచ్చలు, కాళ్ళు చేతులు లలో తిమ్మిర్లు రావడం, చమట రాకుండా ఉన్న మచ్చలు, తదితర లక్షణాలు ఉన్న వారిని గుర్తించడానికి సర్వే చేపట్టామని తెలిపారు. ఏఎన్ఎమ్ లు ఆశా వర్కర్లు అందరూ ఉదయం 6గంటల నుండి 9గంటల వరకు ప్రతి రోజు 20ఇళ్ళను సర్వే చేసి రిపోర్ట్ ఇవ్వవలసి ఉంటుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్ వైజర్ జయప్రకాష్, లెప్రసై నోడల్ పర్సన్ రంజిత్ కుమార్, ఆశా వర్కర్లు రాజేశ్వరి, రామలక్ష్మి, జగన్ మాత, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా



ములుగు,ఆగష్టు 30 (తీన్మార్ న్యూస్): నూతన వధూవరులను సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఆశీర్వదించారు. ములుగు జిల్లా కేంద్రానికి చెందిన కొమ్మినేని ఉపేంద్ర కీబీ శే లక్ష్మీనారాయణ దంపతుల కుమారుడు భానుప్రశాంత్ సుధాకీర్తిలతల వివాహం బుధవారం ములుగు డీఎల్ఆర్ గార్డెన్ లో జరగగా వివాహనికి హాజరైన తస్లీమా వధూవరులకు నూతన వస్త్రాలు అందించి, శుభాకాంక్షలు తెలిపిన తస్లీమా వారిని ఆశీర్వదించారు.

## కాంగ్రెస్ లో చేరానున్న సీతా దయాకర్ రెడ్డి



మక్తల్, ఆగస్టు 30(తీన్మార్ న్యూస్): టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే సీత దయాకర్ రెడ్డి భేటీ అయ్యారు. రేవంత్ రెడ్డి నివాసానికి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన సీత దయాకర్ రెడ్డి త్వరలో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సీత దయాకర్ రెడ్డి పార్టీలో చేరనున్నారు. ఇప్పటికే మక్తల్ కాంగ్రెస్ టికెట్ కోసం వారి కుమారుడు సిద్ధార్ద్ దరఖాస్తు చేసుకున్నారు.

## రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, ఆగస్టు 30(తీన్మార్ న్యూస్): రక్షాబంధన్ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి తెలిపారు. అన్నా చెల్లెళ్ల మధ్య అనుబంధాన్ని ప్రతిబింబిస్తుందని, భారతీయ సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాఖీతో అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానుబంధం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. సోదరులంతా తమ అక్కాచెల్లెళ్లపై అనిర్వచనీయమైన ప్రేమను కురిపించడంతోపాటు వారి రక్షణ బాధ్యతలు తీసుకోవాలని కోరారు. జీవితాంతం తమకు అండగా ఉండాలని ఆడబిడ్డలు అనురాగంతో తమ అన్నాదమ్ముల చేతికి రాఖీ కట్టడం గొప్ప సందర్భంగా అభివర్ణించారు.

## తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తెస్తాం

### – రేగు బాల్ నరసయ్య



రాజాపేట, ఆగస్టు 30(తీన్మార్ న్యూస్): తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తెస్తామని గడప గడపకు తెలుగుదేశం పార్టీని తీసుకెళ్తామని ఆలేరు నియోజకవర్గ కోఆర్డినేటర్ రేగు బాల్ నరసయ్య అన్నారు. రాజపేట మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి ప్రతి గడపగడపకు తెలుగుదేశం పార్టీ జెండాను తీసుకెళ్తామని అన్నారు. రానున్న రోజుల్లో ఆలేరులో తెలుగుదేశం జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండలం పార్టీ కన్వీనర్ శీలం శ్రీనివాసరెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు అనంతుల నరసింహారెడ్డి, తుర్కపల్లి మండల పార్టీ ప్రెసిడెంట్ గుండా భాస్కర్, యాదగిరిగుట్ట మండల పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, కళ్లెం బాబురావు, శీలం సత్తిరెడ్డి, డాక్టర్ కనకయ్య, సిద్ధులు శీలం నవీన్ రెడ్డి, శీలం నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సువర్ణ కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వమే ఆదుకోవాలి

మక్తల్, ఆగస్టు 30(తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లా, మక్తల్ మండలం, సంగంబండ గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికురాలైన సొట్ట సువర్ణ ప్రమాదవశాత్తు పనిచేస్తుండగా పాముకాటుకు గురై చనిపోయిన దని ఆమె కుటుంబాన్ని ప్రభుత్వమే అన్ని విధాలుగా ఆదుకోవాలని ఏఐటియుసి నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న డిమాండ్ చేశారు. సంగంబండ గ్రామంలో భవన నిర్మాణరంగ కార్మికురాలిగా పనిచేస్తుండగానే పాముకాటు గురైందని మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిందని ఆయన అన్నారు. మరణించిన సువర్ణ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని కొండన్న డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని కొండన్న పరామర్శించి తమ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఆమె కుటుంబానికి సానుభూతిని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మృతురాలు సువర్ణ కుటుంబ సభ్యులు, సువర్ణ భర్త తిమ్మప్ప, గ్రామస్తులు సత్య రెడ్డి, సిద్ధార్థ రెడ్డి,



ఎంపీటీసీ తిమ్మప్ప, ఉప సర్పంచ్ కేశవరెడ్డి, గజలప్ప, ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుర్లపల్లి హనుమంతు, జిల్లా నాయకులు ఉప్పర్ పల్లి కురుమప్ప, ఎల్.బాలు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

## – ఎర్ర కృష్ణ జాంబవ్, రమేష్ నాయక్



దేవరకొండ, ఆగస్టు 30(తీన్మార్ న్యూస్): వట్టే జానయ్య యాదవ్ పై అక్రమంగా 71 కేసులు బనాయించి విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి చేసిన అరాచకాలను చూసి బహుజన బిడ్డ ఒట్టే జానయ్య యాదవ్ కి అండగా నిలబడాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఈరోజు చలో సూర్యపేట కార్యక్రమంనికి వెళ్ళనీయకుండా బహుజన్ సమాజ్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జి ఎర్ర కృష్ణ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు రామావత్ రమేష్ నాయక్ ని అక్రమంగా ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని ఖండిస్తూ అరెస్టులతోని ఉద్యమాన్ని ఆపలేరని, వట్టే జానయ్య యాదవ్ కుటుంబాన్నికి అండగా బహుజన్ సమాజ్ పార్టీ ఉంటుందని జగదీశ్వర్ రెడ్డి అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు. మీరు చేసిన అక్రమాలను అన్నిటిని బయటికి తీసి మిమ్మల్ని జైలుకు పంపించడం ఖాయం రాబోయే ఎలక్షన్లలో మా బహుజన బిడ్డలందరూ కూడా ఏకమై నిన్ను, బిఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపించడం ఖాయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించండి

## – కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన గ్రామస్తులు

పెబ్బేరు, ఆగస్టు 30(తీన్మార్ న్యూస్): తమ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని గ్రామస్తులు గుమ్మడం లో పర్యటిస్తున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రం ఇచ్చిన సర్పంచ్ సువర్ణ మాట్లాడుతూ గ్రామాన్ని మండల కేంద్రంలో ప్రకటించేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని, చుట్టుపక్కల గ్రామాలైన యాపర్ల, గుమ్మడం తాండా, తిప్పాయపల్లి, అయ్యవారిపల్లి, పాతపల్లి, బూడిదపాడు, ఈర్ల దిన్నే గ్రామాలలో మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతు కమిటీ అధ్యక్షుడు కావలి కురుమన్న మాట్లాడుతూ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని మంత్రి నిరంజన్ రెడ్డి కూడా కలిసి విజ్ఞప్తి చేసినట్లు, మంత్రి



సానుకూలంగా స్పందించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముష్టి వెంకటేశ్వర్లు, రాజు, రాముడు, ఆశన్న, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే పై పిర్యాదు

## – మర్రి జనార్దన్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని డిమాండ్




ఆలేరు, ఆగస్టు 30(తీన్మార్ న్యూస్): ఆలేరు మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉట్కూరి సురేష్ ఆధ్వర్యంలో పాదయాత్రలోని ప్రచార రథం ర్యాలీలో నాగర్ కర్నూలు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాల్చి చంపేస్తానంటూ బెదిరించి ఘాటు వ్యాఖ్యలు తో రెచ్చగొట్టి టిఆర్ఎస్ కార్యకర్తలతో కొట్టిచ్చి చంపుతానని బెదిరింపులు పాల్పడినందుకు నాగర్కర్నూల్ ఎమ్మెల్యే పై మర్రి జనార్దన్ రెడ్డి పై ఆలేరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి చర్యలు తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా బాధ్యత వహించి ఇలాంటి వారిని కట్టడి చేయాలని మనవి చేస్తూ ఖబర్దార్ మరి జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉప్పెనల ఎగిసి పడితేనే ఆ ఉప్పునుల కొట్టుకపోతావు అలాంటిది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను చంపుతామని అనడం ఇంతవరకు కరెక్టు ఒక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అయి ఉండి ప్రజాప్రతినిధిగా జనాలకు ఏం మెసేజ్ ఇద్దామని ఇలాంటి బెదిరింపు చర్యలను కట్టడి చేయాలని కంప్లైంట్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆలేరు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి విద్యాసాగర్, యూత్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కర్రే అజయ్, పర్రె రమేష్, అంగిడి ఆంజనేయులు, ఐల కృష్ణ, మక్బూద్ భాయ్, బాలకృష్ణ, తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బీఎస్పీ నాయకుల ముందస్తు అరెస్ట్ అప్రజాస్వామికం


## – బహుజన సమాజ్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఘనపురం కృష్ణ

పెబ్బేరు, ఆగస్టు 30(తీన్మార్ న్యూస్): బీఎస్పీ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని బహుజన సమాజ్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఘనపురం కృష్ణ అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపు మేరకు బీసీ నాయకుడు వట్టే జానయ్య యాదవ్ పై పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా చలో సూర్యాపేట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. పెబ్బేరు మండలం నుంచి ఇట్టి కార్యక్రమానికి వెళుతున్న మమ్మల్ని పోలీసులు ముందస్తు అరెస్ట్ అప్రజాస్వామికమని అన్నారు. ఎన్ని జరిగిన సూర్యాపేటలో బహుజన పార్టీ రాజ్యాధికారం సాధించి తీరుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. తొమ్మిదేళ్లు మంత్రి జగదీష్ రెడ్డితో తిరిగిన జానయ్యపై లేని కేసులు బహుజన్ సమాజ్ పార్టీలో చేరిన తర్వాత రాత్రికి రాత్రే ఒకటే రోజులో




76 కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గూడెం ఎల్లస్వామి, మండల అధ్యక్షులు గుడిసె రాంబాబు, పట్టణ అధ్యక్షుడు జాంపల్లి రాములు, కార్యదర్శి భరత్, మనోహర్, గుడిసె వేణు, కార్తీక్, గంధం అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



రాజపేట, ఆగస్టు 30(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలో రాజాపేట శక్తి కేంద్రం ఇంచార్జ్ చల్మెల పల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ రక్షాబంధన్ కానుకగా దేశవ్యాప్తంగా మహిళలకు గ్యాస్ సిలిండర్ పై 200 రూపాయలు ఉజ్వల గ్యాస్ పై 400 రూపాయలు తగ్గించడంపై చరిత్రకమైన నిర్ణయం తీసుకున్నారని దేశ ప్రధానమంత్రి చిత్రపటానికి గాంధీ చౌరస్తాలో మహిళలు, భారతీయ జనతా పార్టీ శ్రేణులతో కలసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, స్థానిక ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మండల ప్రధాన కార్యదర్శి పాలసంఘం చైర్మన్ గాండ్ల నర్సింగరావు, రాజపేట బూత్ అధ్యక్షులు చిగుళ్ల బీరప్ప, యువమోర్చా నాయకులు కోయ మధు, పెంట వెంకటేష్ కిసాన్ మోర్చా నాయకులు రేగు ఎల్లయ్య, జడల శేఖర్, గౌటె రాజు, కొంక నర్సింలు, శేషాద్రి, రాజపేట గ్రామ మహిళలు గుండేటి రేణుక, ఉడుతల యాకమ్మ, కోయ లక్ష్మీ, గొలిన పద్మ, వెంకటపురం భారతమ్మ, శివ మండల భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్

రాజాపేట, ఆగస్టు 30(తీన్మార్ న్యూస్): మండల కేంద్రానికి చెందిన భరాస సీనియర్ నాయకులు బొందుగుల సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి కుమారుడు తిలక్ రెడ్డి వివాహం స్నేహారెడ్డి తో హైదరాబాద్ రాగి కన్వెన్షన్ లో జరిగిన వివాహానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, నాగీర్తి రాజిరెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్,మండల సెక్రెటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, యువజన నాయకులు పల్లె సంతోష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, సీనియర్ నాయకులు సట్టు తిరుమలేష్, జల్లా బిక్షపతి, కాకల ఉపేందర్, సర్పంచ్ లు గుంటి మధుసూదన్ రెడ్డి, ఠాకూర్ ధర్మేందర్ సింగ్, జూకటి బాలస్వామి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎర్ర గోగుల జస్వంత్, కరాటే బాలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరల నాగరాజు, మండల సోషల్ మీడియా కన్వీనర్ గంధ మల్ల సురేష్, మోత్కుపల్లి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ ధర తగ్గించినందుకు ప్రధానమంత్రి మోడీ జీ చిత్రపటానికి పాలాభిషేకం

యాచారం, ఆగస్టు 30(తీన్మార్ న్యూస్): ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాఖీ పండుగ ను పురస్కరించుకొని దేశంలోని మహిళలందరికి వంట గ్యాస్ పై 200 రూపాయలు, ఉజ్వల గ్యాస్ పై 400 రూపాయలు తగ్గిచడం తో బిజెపి యాచారం మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తాండ్ర రవీంధర్ మాట్లాడుతూ ఇరవై, ముప్పై రూపాయలు పెరిగితేనే బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లు కట్టెలు తెచ్చి, నరేంద్ర మోడీ చిత్ర పటాన్ని దహనం చేయడం విడ్డూరమన్నారు. ఈ రోజు ఎందుకు నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తలేరో చెప్పాలని అన్నారు. ఎలాంటి తరతమ్యాలు



లేకుండా అందరికి సంక్షేమ పథకాలు నరేంద్ర మోడీ ప్రభత్వం ఇస్తుందని అన్నారు. రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని అప్పుడు కేంద్రం ప్రభుత్వం ద్వారా అందె అన్ని పథకాలు అందుతాయాని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మల్కిజ్ గూడ ఉపసర్పంచ్ పల్లపు నరేష్, ప్రధాన కార్యదర్శి నడుకడి కృష్ణ, ఉపాధ్యాక్షులు పత్తి రాజు, విష్ణు రెడ్డి, గౌర లక్ష్మన్, కార్యదర్శి గొరిగే హరికృష్ణ, బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్త, నారిమళ్ళ రమేష్, సంతోష్ గుప్త, తడక మల్ల వేణు, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి సంగెమ్ శ్రీనాథ్, బీజేవైఎం కార్యదర్శి బన్నే శివ, నాయకులు బాష, పాండు, శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యం లో నిరసన

## ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు బైరమోని మల్లేష్

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 30(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ పార్టీ ముదిరాజ్ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క సీటు కూడా ఇవ్వకుండా మొత్తం అభ్యర్థుల ఎంపిక పూర్తి చేసి ముదిరాజులను రాజకీయంగా అణిచివేసే విధానాన్ని తీవ్రంగా నిరసిస్తూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ముధిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ అధ్యక్షులు గంట బిక్షపతి అధ్యక్షతన బారి ఎత్తున బైక్ ర్యాలీ నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు బైరమోని మల్లేష్ పాల్గొన్నారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు సమర్పించారు.

ఈ సందర్భంగా పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం లో అతి పెద్ద సామాజిక వర్గమైన ముధిరాజ్ లకు బిఆర్ఎస్ ఒక్క సీటు కూడా ఖరారు చేయకపోవడం దురదృష్ట కరమని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం లో ముదిరాజ్ ల పాత్రను గుర్తించకుండా కేసీఆర్ ప్రభుత్వం తమను అవమానానికి గురి చేసిందని, ఇంకా ప్రకటించని సీట్ల లో ముదిరాజ్ లకి కేటాయించాలని డిమాండ్ చేసారు. ముదిరాజ్ కుటుంబీకులందరూ ప్రతి గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీ కి వ్యతిరేకంగా పనిచేయాలని, ముదిరాజ్ సమాజం డిమాండ్ చేస్తుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షులు కావలి వెంకటేష్, జిల్లా నాయకులు కావలి నర్సింహ,






నియోజగవర్గ అధ్యక్షులు గంట బిక్షపతి, రమణమోని లింగం, జిలమోని సత్తయ్య, కావలి శ్రీశైలం, నీలం శ్రీకాంత్, దూస వెంకటేష్, బట్టు నరేష్, రవీంధర్, పిట్టల సత్తయ్య, చింతకింది చక్రపాణి, కావాలి దనుంజయ, కాకి సత్యప్రకాష్, కాకి వేణు, ముధిరాజ్ సంఘం నాయకులు, తధితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ గర్ల్స్ స్టూడెంట్స్ కన్వినింగ్ కమిటీ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు

## – జిల్లా సహాయ కార్యదర్శి సరళ
## – జిఎస్సిసి నాయకురాలు సంగీత




ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30(తీన్మార్ న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గర్ల్స్ స్టూడెంట్స్ కన్వినింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్ రక్షాబంధన్ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి సరళ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థినులకు మహిళలకు రక్షణ కల్పించాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న గర్ల్స్ హాస్టల్ వద్ద పెట్రోలింగ్ వాహనాలను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా కాలేజీల్లో అమ్మాయిల పైన అల్లర్లకు పాల్పడకుండా విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని, మీరే జిల్లా మొత్తం ఉన్నటువంటి విద్యార్థినిలకు మహిళలకు అన్నలాగా రక్షణ కల్పించాలని, కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ కూడా స్పందిస్తూ



ఎస్ఎఫ్ఐ గర్ల్స్ నాయకత్వం అందరికీ జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థినిలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారని ఆమె మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు నవ్య నాయకులు అంజలి, భార్గవి, షరీఫ, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# కుర్మా రెడ్డిని పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



దేవరకొండ, ఆగస్టు 30(తీన్మార్ న్యూస్): డిండి మండలం, తవక్లపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజేష్ రెడ్డి తండ్రి కుర్మా రెడ్డి హైదరాబాద్ లోని గ్లోబల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కూర్మా రెడ్డిని బుధవారం దేవరకొండ శాసన సభ్యులు, నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టివిఎన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో బహుజన రాజ్యాన్ని ఆపలేరు

**– ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిఎంహెచ్ చైర్మెన్ వట్టే జానయ్య యాదవ్ పై అక్రమ కేసులు కొట్టివేయాలి**



నల్లగొండ బ్యూరో,(తీన్మార్ న్యూస్): ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిఎం హెచ్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ పై మంత్రి జగదీష్ రెడ్డి చేస్తున్న అక్రమ కేసులను తిరును నిరసిస్తూ బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర సీఎం అభ్యర్థి & రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్: అర్ఎస్. ప్రవీణ్ కుమార్ చలో సూర్యాపేట పిలుపు మేరకు నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని, నకిరేకల్ నియోజకవర్గ నాయకులు సూర్యాపేట కు తరలి వెళ్లగా మార్గ మధ్యలో అరెస్టు చేసి అర్వపల్లి కి తరలించారు. అనంతరం నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ బీసీ బిడ్డ అయిన వట్టే జానయ్య యాదవ్ పై దాదాపు 170 కేసులు పెడుతూ, అక్రమ అరెస్టులు పెట్టి బనాయిస్తూ వేధించడం చాలా సిగ్గుచేటు బీసీలతో ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి బీసీలను రాజకీయంగా ఎదగనీయకుండా వారిని అణచివేయడంలో భాగంగానే ఈ అరెస్టులకు తెర లేపినారని మేం భావిస్తున్నాం. వెంటనే తెలంగాణ ప్రభుత్వం వట్టే జానయ్య యాదవ్ పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని లేనిపక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు – డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ పిలుపు మేరకు బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బహుజనులమంత ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఈ దగాకోరు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారు నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని, నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు పావిరాల నర్సింహా యాదవ్, నార్కట్ పల్లి మండల అధ్యక్షులు చెరుకుపల్లి శాంతి కుమార్, రామన్నపేట మండల అధ్యక్షులు మేడి సంతోష్, కేతేపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, రామన్నపేట మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహా, చిట్యాల మండల కోశాధికారి మునుగోటి సత్తయ్య, చిట్యాల అడ్వైజర్ జిట్ట నర్సింహా రాజ్, అన్నమళ్ళ సైదులు బిఎస్పి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రమబద్ధీకరణపై ఉత్కంఠ!



మహబూబ్‌నగర్:ఉమ్మడి జిల్లాలో జీవో నంబరు 58, 59 కింద వచ్చిన దరఖాస్తులపై స్పష్టత రావడంతో లబ్ధిదారుల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ జీవో ద్వారా స్థలాలను క్రమబద్ధీకరిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. జీవో నంబరు 58 కింద ఉమ్మడి జిల్లాలో మొత్తం 2,820 దరఖాస్తులొచ్చాయి. అత్యధికంగా మహబూబ్‌నగర్ అర్బన్‌లో 392, జడ్చర్ల–285, నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ–196, అచ్చంపేట–178, తెలకపల్లి–75, కల్వకుర్తి–47, వనపర్తి–96, నారాయణపేట–42, గద్వాల–41 దరఖాస్తులు వచ్చాయి. సీసీఎల్ఏ దరఖాస్తులను పరిశీలించి కలెక్టర్ల లాగిన్‌కు అర్హత అనుకున్నవీ పంపించారు. జిల్లా అధికారులు వాటిని మరోసారి పరిశీలించి జీవో నంబరు 58 ద్వారా లబ్ధిదారుల తుది జాబితాను రూపొందించాల్సి ఉంది. జీవో నంబరు 58 ప్రకారం ప్రభుత్వ స్థలంలో 2014 జూన్ 2 నాటికే 125 గజాల లోపు ఇళ్లు నిర్మించుకొని ఉండాలి. ఆ లబ్ధిదారుడు దారిద్ర్యరేఖకు దిగువ ఉండాలి. ఆ స్థలం దేవాదాయ, అసైన్డ్, వక్ఫ్ తదితర భూములు అయి ఉండకూడదు. ఈ నిబంధనలతో అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించారు. జీవో నంబరు 58 ద్వారా ఉమ్మడి జిల్లాలో అర్హత ఉన్నవి 100 లోపే ఉన్నట్లు సమాచారం. వీరికి పట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఉమ్మడి జిల్లాలో ఈ జీవో కింద చేసుకున్న దరఖాస్తులను చాలాచోట్ల తిరస్కరించారు. ప్రధానంగా 59 జీవో ప్రకారం వచ్చిన దరఖాస్తులను పక్కనపెట్టారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్ జిల్లాలో 90 దరఖాస్తులు సక్రమంగా ఉన్నట్లు గుర్తించగా అందులో 70 దరఖాస్తులు మహబూబ్‌నగర్‌లోనే ఉన్నాయి. వీటిలోనూ కొందరు తప్పుడు పత్రాలు సమర్పించి దరఖాస్తులు చేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. వనపర్తి జిల్లాలో 9, నాగర్‌కర్నూల్ జిల్లాలో 9 దరఖాస్తులను మాత్రమే సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. నారాయణపేట, గద్వాల జిల్లాలో 59 జీవో ప్రకారం సక్రమంగా ఉన్నట్లు గుర్తించలేదు. ప్రభుత్వం తాజాగా దరఖాస్తు చేసుకున్న తేదీ నాటి నుంచి పరిగణలోకి తీసుకోవాలని కోరడంతో మళ్లీ 59 జీవో దరఖాస్తులపై విచారణ చేపట్టనుండడంతో వీటి సంఖ్య పెరిగే అవకాశం ఉంది. వీటిపై మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు, నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్ 'ఈనాడు'తో మాట్లాడుతూ 59 జీవో కింద దరఖాస్తు చేసుకున్న తేదీ నాటికి పరిగణించాలని ఆదేశాలు వచ్చాయన్నారు. ఆ ప్రకారం మళ్లీ సర్వే చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. 125 గజాల స్థలం కంటే అధికంగా ఉన్న ప్రభుత్వ స్థలంలో ఇళ్లు కట్టుకుంటే జీవో నంబరు 59 కిందకు రానున్నాయి.


ఈ జీవో కిందకు వచ్చే వారు మార్కెట్ విలువ ప్రకారం ప్రభుత్వానికి ధర చెల్లించాల్సి ఉంటుంది. గతేడాది ప్రభుత్వం రెండోసారి ఈ జీవో జారీ చేసిన సమయంలో 2014 మార్కెట్ ధర ప్రకారం చెల్లించాలని పేర్కొంది. తాజాగా ప్రభుత్వం 2022 మార్చి నాటి మార్కెట్ విలువ ధర చెల్లించాలని నిర్ణయం తీసుకోవడంతో లబ్ధిదారులపై తీవ్ర భారం పడనుంది. ఈ జీవో ప్రకారం ఉమ్మడి జిల్లాలో 950 దరఖాస్తులొచ్చాయి. వీటిలో 180 అర్హత ఉన్నవిగా తేల్చారు. ప్రభుత్వ నిర్ణయంతో 2014కు బదులు 2022 నాటికి మార్కెట్ ధర ప్రకారం ప్రభుత్వానికి రుసుం చెల్లించాలి. 2014 జూన్ 2 నాటికి కబ్జాలో ఉన్న నిబంధనను ఎత్తేసి 2022లో దరఖాస్తు చేసుకున్న తేదీకి నిర్మాణంలో ఉండాలని నిబంధన పెట్టడంతో ఉమ్మడి జిల్లాలో మరోసారి 950 దరఖాస్తులు పరిశీలన చేయాల్సి ఉంటుంది. దీంతో మరోసారి జీవో నంబరు 59 దరఖాస్తులను అధికారులు పరిశీలించే అవకాశం ఉంది.

# పచ్చదనం హరీ.. పట్టించుకునే వారేరీ?



వేములవాడ:రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని పచ్చదనం పెంపునకు కృషి చేస్తుంటే కొందరు పెరిగిన చెట్లను హరించి వేస్తున్నారు. బైపాస్ రహదారుల వెంబడి రోజుకో చోట ఏపుగా పెరిగిన చెట్లు నరికివేతకు గురువుతున్నాయి. ఇదంతా మున్సిపల్ అధికారుల కళ్ల ముందే జరుగుతున్నప్పటికీ పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. వేములవాడ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోంది. ఇందులో భాగంగా రహదారులను, కూడళ్లను అభివృద్ధి చేసే పనులు కొనసాగుతున్నాయి. వేములవాడ మొదటి, రెండో బైపాస్ రహదారులను అభివృద్ధి చేసి రహదారికి ఇరువైపులా మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టారు. నాలుగేళ్ల క్రితం అటవీశాఖ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో బైపాస్ రహదారుల వెంబడి, నంది కమాన్ నుంచి తిప్పాపూర్ వరకు ఇరువైపులా వివిధ రకాల నీడనిచ్చే మొక్కలు, పూలచెట్లను, డివైడర్ల మధ్య దాదాపు పది వేల మొక్కలను నాటి సంరక్షించారు. అనంతరం ఆ మొక్కల బాధ్యతలను మున్సిపల్ అధికారులకు అప్పగించారు. అవి ఏపుగా పెరిగి రహదారులకు పచ్చదనాన్ని పంచడంతో పాటు ఆకర్షణగా నిలుస్తున్నాయి. అలాంటి పచ్చని చెట్లు రోజు రోజుకు గొడ్డలి వేటుకు గురువుతున్నాయి. బైపాస్ రహదారుల వెంబడి నూతనంగా ఇళ్లు నిర్మాణం చేసుకుంటున్న కొందరు ఇంటి యజమానులు పచ్చని చెట్లను యథేచ్ఛగా నరికేస్తున్నారు. రెండేళ్లుగా వేములవాడలోని బైపాస్ రహదారుల వెంబడి పెద్ద ఎత్తున దుకాణాల సముదాయాలు, ఇళ్ల నిర్మాణాలు జరిగిన ప్రాంతాల్లో క్రమంగా పచ్చదనం కనుమరుగవుతోంది. ముందుగా చెట్ల కొమ్మలను నరికి వేస్తూ కొన్ని రోజుల విరామం అనంతరం రాత్రికి రాత్రి చెట్లను పూర్తిగా తొలగిస్తూ తమ భవనాల ముందు చదును చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు బైపాస్ రహదారికి ఇరువైపులా మొక్కల సంరక్షణపై దృష్టి సారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. బైపాస్ రహదారుల వెంబడి భవన నిర్మాణదారులు చెట్లను తొలగిస్తున్న విషయం తమ దృష్టికి రాలేదు. క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. చెట్లు తొలగించిన వారిని గుర్తించి జరిమానా విధిస్తాం.

# నీటి శుద్ధి యంత్రాలకు మోక్షమెప్పుడో..!



వీపనగండ్ల :నిరుపేద, అనాథ బాలికలకు పూర్తి స్థాయిల్లో సౌకర్యాలు కల్పించి, నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల(కేజీబీవీ)ను ఏర్పాటుచేసింది. ఈ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులకు స్వచ్ఛమైన తాగునీరివ్వాలని సంకల్పించి రూ.లక్షల ఖర్చుతో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటుచేసింది. అయితే ఇవి చిన్నపాటి మరమ్మతులకు గురైనా, పట్టించుకునేవారే లేకపోయారు. ఫలితంగా దాదాపు అన్ని చోట్ల ఇవి మూలనపడ్డాయి. కేజీబీవీల బాలికలకు శుద్ధినీరు కరవైంది. వనపర్తి జిల్లాలో 15 కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలున్నాయి. అమరచింత, ఆత్మకూరు, గోపాల్‌పేట్, వనపర్తిల్లో ఉన్న కేజీబీవీల్లో ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకూ జూనియర్ కళాశాలలూ కొనసాగుతున్నాయి. వీటిలో 4,300 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ విద్యాలయాల్లో చదువుతున్న బాలికలకు శుద్ధిజలం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కొన్ని సంవత్సరాల క్రితం జలమణి పథకం కింద ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. పాఠశాలల విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు నిధులు వెచ్చించి, ఈ కేంద్రాల ఏర్పాటు, నిర్వహణను ఓ సంస్థకు అప్పగించింది. అయితే వాటిని అమర్చిన కొంత కాలానికే అవి మూలకు చేరాయి. కొన్ని చోట్ల పరికరాలు పగిలిపోగా, మరికొన్ని చోట్ల ప్లాంట్లు పాడైపోయాయి. వాటికి మరమ్మతులు చేయించకపోవడంతో అవి మూలనపడ్డాయి. వీటికి మరమ్మతులు చేయించాలని ఉన్నతాధికారులకు నివేదికలు పంపినా ప్రయోజనం లేకపోయింది. ఈ పాఠశాలల్లో ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్లు పనిచేయకపోవడంతో బయట్ని నుంచే శుద్ధినీటిని తెప్పిస్తున్నారు. ఇలా ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన నీటిని ఓ డ్రమ్ములో పోసి నిల్వ ఉంచుతారు. ఆ నీటిని బాలికలు వాళ్ల సీసాల్లో పోసుకుంటారు. బయటి నుంచి తెచ్చిన ఈ నీరు అయిపోతే.. తిరిగి వచ్చేవరకూ పిల్లలు నిరీక్షించాల్సిందే. పక్కనున్న గ్రామాల నుంచి కొన్ని కేజీబీవీలకు 'మిషన్ భగీరథ' నీటిని సరఫరా చేస్తున్నా, వాటిని తాగేందుకు ఆయా విద్యాలయాల్లోని బాలికలు ఇష్టపడడం లేదు.

# రక్షణ లేని సర్కారు సొమ్ము...!

- అక్రమంగా నరికివేస్తున్న చెట్లు
- కాసుల కక్కుర్తిలో నీటిపారుదల శాఖ
- కాలువ కట్టకి చెట్లు పెంచేది పోయి అమ్ముకునే స్థాయికి దిగజారిన శాఖ
- సమాచారం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు
- అనుమతులు లేవని తెల్చేసున ఫారెస్ట్ అధికారులు
- కలపను తరలిస్తున్న ట్రాక్టర్ మరియు క్రైన్ ను సీజ్ చేసిన అధికారులు
- ఇంద్రపాలనగరం - శోభనాద్రిపురం మధ్య కెనాల్ పై ఘటన






భువనగిరి జిల్లా ప్రతినిధి, ఆగష్టు 30(తీన్మార్ న్యూస్): జిల్లాలోని రామన్నపేట మండలం పరిధిలో రెండు గ్రామాల మధ్య జరిగిన ఘటనలో సర్కారు సొమ్ము కి రక్షణ లేకుండా పోయింది. వివరాల్లోకి వెళితే...ఇంద్రపాలనగరం– శోభనాద్రిపురం పరివాహక ప్రాంతంలో ప్రవహిస్తున్న ఆసిఫ్ నగర్ కాలువ వెంబడి ఉన్న తుమ్మ చెట్లను నీటిపారుదల శాఖ అధికారులు కాసులకు కక్కుర్తి పడి అక్రమంగా చెట్లను నరికి వేయడం ఎంతో సిగ్గుచేటుగా మారింది. కాలువ కట్టా వెంట చెట్లు పెంచేది పోయి ఇలా దిగజారి పోవడం ఎంటని సమస్త ప్రజలు చర్చించుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహార కార్యక్రమంపై కనీస అవగాహన లేకుండా, కాసులకి కక్కుర్తి పడి అధికారులు చెట్లు అమ్ముకోవడం ఎంతవరకు సమంజసం అని సభ్య సమాజం ప్రశ్నిస్తుంది. ఇట్టి వ్యవహారంపై కాలువ పరిహార ప్రాంతంలో ఉన్నటువంటి రైతాంగం ఫారెస్ట్ అధికారులకు విశ్వాసనీయ సమాచారం ఇవ్వడంతో ఫారెస్ట్ అధికారి శ్రీనివాస్ తన బృందంతో కలిసి అక్రమంగా కలప ను తరలిస్తున్న ట్రాక్టర్ మరియు క్రైన్ ను ఫారెస్ట్ అధికారులు సీజ్ చేశారు. ఇట్టి విషయమై ఫారెస్ట్ అధికారి శ్రీనివాస్ ను వివరణ కోరగా సుమారు 4:30 గంటల ప్రాంతంలో మాకు సమాచారం అందుకున్న వెంటనే ఫారెస్ట్ బీట్ ఆఫీసర్,సిబ్బందితో కలసి సాయంత్రం 05:15 సమయానికి ఘటన స్థలానికి చేరుకోవడం జరిగిందని, చెట్లు నరికిన ప్రాంతాన్ని పరిశీలించి వెంటనే అక్కడ వాహనాలను ఫారెస్ట్ అధికారులు కస్టడీలోకి తీసుకున్నట్లు, అక్కడ నరికివేయడానికి చాలా చెట్లు ఉన్నాయని, ఒకవేళ ఫారెస్ట్ వాళ్ళము వెళ్లకుంటే అన్ని చెట్లు నారికివేసే వాళ్ళని, సుమారు 30 చెట్లు ఉంటాయని, అప్పటికి సుమారుగా తుమ్మ, వేప చెట్లు 8 వరకు నరికివేసినట్లు, అక్కడ అన్ని తుమ్మ చెట్లు ఉన్నాయని, అక్కడి నుండి తిసుకువచ్చిన కలపతో పాటు ట్రాక్టర్, క్రైన్ ను రామన్నపేట కి తరలించడం జరిగిందని, ఈ రాత్రి సమయం లో చౌటుప్పల్ ఫారెస్ట్ ఆఫీస్ కి తరలించడం ఇబ్బంది గా ఉంటదని, ఇక్కడే మిల్లు దగర సేఫ్ గా స్టడీ సమన్లు చేసి, సర్టిఫికెట్ లు తీసుకుంటామని, మరుసటి రోజు వారు అధికారులని కలసిన తర్వాత ఎలాంటి చర్యలు ఉంటామని తెలుపుతాము అని, ఇక్కడ చెట్లు నరికివేయడానికి ఎటువంటి అనుమతులు లేవని వీరిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# ప్రభుత్వ విప్ గెలుపు కోసం పూజలు



రాజాపేట, ఆగస్టు 30(తీన్మార్ న్యూస్): ఆలేరు అసెంబ్లీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మూడోసారి ఎంపికైన ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్రెడ్డి భారీ మెజార్టీతో పొందాలని కోరుతూ బుధ వారం మదనదుర్గమ్మ ఆలయంలో జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా గతంలో కంటే రెట్టింపు మెజార్టీతో గెలుపొంది మంత్రి కావాలని ఆకాంక్షిస్తూ దేవతను వేడుకు న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నకిర్త కనకరాజు, పుప్పాల నరేష్, తదితరులు ఉన్నారు.

# డిండి కాలువ మట్టి కాసులు కురిపిస్తోంది!



అచ్చంపేట,:డిండి ఎత్తిపోతల పథకం (డీఎల్ఐ) కాలువ మట్టిని అక్రమార్కులు కొల్లగొడుతూ కాసుల పంట పండిస్తున్నారు. నియోజకవర్గంలోని వంగూరు మండల పరిధిలో మట్టి దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. రియల్ వ్యాపారం ఊపందుకోవడంతో అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల పరిధిలో వెలుస్తున్న వెంచర్లలో చదును చేసేందుకు ఈ మట్టిని వాడుతున్నారు. వంగూరు మండలంలోని సర్వారెడ్డిపల్లి, డిండి చింతపల్లి, నర్సంపల్లి–గాజర మధ్య డీఎల్ఐ మట్టిని టిప్పర్లతో తరలిస్తూ మాఫియా దోపిడీకి పాల్పడుతోంది. డీఎల్ఐ కాలువను తవ్వగా తీసిన మట్టిని ఇరువైపులా పోయడంతో అక్రమార్కుల కన్ను పడింది. ఎలాంటి ఖర్చు లేకుండా మట్టిని తరలిస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నారు. రెండు నెలలుగా అక్రమ దందా కొనసాగుతున్నా.. పట్టించుకునే వారు కరవయ్యారు. రియల్టర్లతో పాటు కొత్తగా ఇళ్లు కట్టుకునే వారు మట్టి వ్యాపారులను ఆశ్రయిస్తుండటంతో వారి పంట పండుతోంది. టిప్పర్ల కొనుగోలుతో నెలకు రూ. 2.33 కోట్ల అక్రమార్జన : మార్కెట్‌లో మట్టికి డిమాండ్ ఉండటంతో పొక్లెయిన్‌తో తోడి టిప్పర్లతో అక్రమ రవాణా చేస్తున్నారు. కాసుల పంట పండిస్తున్న మట్టిని తరలించేందుకు కొందరు ఏకంగా టిప్పర్లు కొనుగోలు చేశారు. డిండిచింతపల్లిలో రెండు, వంగూరులో నాలుగు టిప్పర్లు కొనుగోలు చేసి రాత్రి, పగలు అనే తేడా లేకుండా డీఎల్ఐ కాలువకు ఇరువైపులా ఉన్న మట్టి తరలిస్తుండటం గమనార్హం. టిప్పరు మట్టిని రూ. 4,500 వంతున విక్రయిస్తున్నారు. ఒక్కో టిప్పరు రోజుకు 14 ట్రిప్పుల మట్టిని తరలిస్తోంది. ఆరు టిప్పర్లతో రోజుకు 84 ట్రిప్పుల మట్టిని కొల్లగొడుతున్నారు. ఒక్కో ట్రిప్పునకు రూ. 4,500 వంతున రోజుకు రూ. 3.78 లక్షల విలువైన మట్టి వ్యాపారం సాగుతోంది. నెలకు మట్టితో రూ. 1.13 కోట్లు సంపాదిస్తున్నారు. అచ్చంపేట, ఉప్పునుంతల మండలాల పరిధిలోని కేఎల్ఐ కాలువ నుంచి నెలకు రూ. 1.20 కోట్ల విలువైన మట్టిని టిప్పరు, ట్రాక్టర్లతో అక్రమంగా తరలిస్తున్నారు. డీఎల్ఐ, కేఎల్ఐ కాలువల నుంచి మాఫియా నెలకు రూ. 2.33 కోట్ల విలువైన మట్టి వ్యాపారం చేస్తోంది. విస్తీర్ణాన్ని పెంచుకోవడంపై రైతుల కన్ను.. : డీఎల్ఐ కాలువ తవ్వకంతో భూములు కోల్పోయిన రైతులకు భూసేకరణ నిబంధనల ప్రకారం ప్రభుత్వం పరిహారం చెల్లించింది. కాలువను తవ్వగా వచ్చిన మట్టిని ఇరువైపులా గుట్టలుగా పోశారు. ఈ మట్టిని తొలగిస్తూ కాలువకు ఇరువైపులా ఉన్న భూముల విస్తీర్ణాన్ని పెంచుకోవడంపై రైతులు కన్నేశారు. పరిహారం పొందిన రైతులకు ఆ భూమిపై ఎలాంటి హక్కులు లేకున్నా.. అయిన భాగాన్ని తమ పొలంలో కలిపేసుకొని పంటలను సాగు చేసుకుంటున్నారు. లింగోటం సమీపంలో కేఎల్ఐ కాలువ పక్కన ఉన్న మట్టిని తరలిస్తే అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ కృష్ణయ్య తెలిపారు. మట్టి తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి పరిశీలించగా అప్పటికే వాహనాలను తరలించారన్నారు. తనిఖీ చేసి వచ్చామని, నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలించడం చట్టవిరుద్ధమన్నారు. డీఎల్ఐ కాలువ మట్టిని తరలిస్తున్న అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతాం. తహశీల్దారు, నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి మట్టిని తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేసేలా చర్యలు తీసుకుంటా.మట్టిని అనుమతి లేకుండా తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయిస్తాం.

# కాలుతున్న నియంత్రికలు..అన్నదాతలకు ఇబ్బందులు

గజ్వేల్ : విద్యుత్తు వినియోగం పెరిగిపోవటంతో భారం ఎక్కువై విద్యుత్తు నియంత్రికలు కాలిపోతున్నాయి. పాడైన వాటి స్థానంలో మరమ్మతు, బిగింపు పూర్తిగా విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలోనే నిర్వహించాల్సి ఉన్నా జిల్లాలో చాలా చోట్ల రైతులే సొంతంగా ఖర్చులు భరిస్తూ తరలిస్తున్నారు. 48 గంటల వ్యవధిలో మరమ్మతు చేసినవి ఇవ్వాలని ఇటీవల ప్రభుత్వం సూచించిన నేపథ్యంలో .జిల్లాలోని కేంద్రాల నిర్వహణపై పరిశీలించగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వెలుగు చూశాయి. జిల్లాలో చేర్యాల, హుస్నాబాద్, గజ్వేల్, తుక్కాపూర్, చిట్టాపూర్‌లలో ఐదు చోట్ల నియంత్రికల మరమ్మతు కేంద్రాలున్నాయి. కాలిపోయిన వాటి స్థానంలో వెంటనే ఇచ్చేం దుకు 450 వరకు రోలింగ్ స్టాక్ నియంత్రికలున్నాయి. తరలించేందుకు జిల్లాలో 9 ప్రభుత్వ వాహనాలు (అద్దె ప్రాతిపదికన ఏర్పాటు చేసిన) ఉన్నాయి. నియంత్రికలు కాలిపోయిన సందర్భంలో క్షేత్రస్థాయి అధికారుల సమాచారం మేరకు వాటిని కేంద్రాలకు తీసుకొచ్చి మరమ్మతు చేసినవి తీసుకుపోయి బిగించాలి.మొరాయించిన సందర్భంలో తమకు సమాచారం ఇస్తే తీసుకొస్తామని అధికారులు చెబుతున్నా ఆలస్యం అవుతోం దని పంటలు ఎండిపోతా యన్న ఆత్రుతతో రైతులే తీసుకొస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

# వ్యాపారుల మాయాజాలంతో పత్తి రైతు చిత్తు!

ఆదిలాబాద్:తెల్ల బంగారంగా పేరొందిన పత్తి పంటకు ప్రసిద్ధి పొందిన ఆదిలాబాద్ జిల్లా రైతులకు కష్టం తప్పడం లేదు. ధరలో పెరుగుదల లేక నష్టమే మిగులుతోంది. అమ్మకానికి పత్తి రావడమే గగనం అనుకుంటే వచ్చిన దానికి సరైన ధర లభించడం లేదు. ముందు నుంచి ధర నిర్ణయంలో వ్యాపారులందరిదీ ఒక మాటగా చెలామణి అవుతోంది. తాజాగా క్వింటాలుకు రూ.7,555 ధర నమోదు కాగా గతేడాది మార్చి 2న రూ.9,500గా నమోదైంది. ఏటికేడు ధరలు పెరగాల్సింది పోయి ఏకంగా క్వింటాలుకు రూ.1,945 కోతపడటం విస్మయానికి గురిచేస్తోంది. ఈ ఏడాది అక్టోబరు 14న కొనుగోళ్లు ప్రారంభమైన రోజు కూడా అప్పటి కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే జోగు రామన్న సూచనలతో 8 శాతం తేమను పరిగణనలోకి తీసుకొని క్వింటాలుకు రూ.8,300 చెల్లించడానికి వ్యాపారవర్గం ముందుకొచ్చింది. ఆ రోజు నమోదైన తేమను మినహాయిస్తే రూ.7 వేల వరకే ధర లభించింది. మూడేళ్ల కిందట భారత పత్తి సంస్థ(సీసీఐ) కొనుగోళ్లు చేసినప్పటికీ రైతులకు కొంత మేలు జరిగింది. కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం మద్దతు ధర రూ.6,025, ఈ ఏడాది రూ.6,380 నిర్ణయించింది. మద్దతు ధరకంటే ఎక్కువనే ప్రైవేటులో ధర నమోదవుతోంది. వాణిజ్య కొనుగోళ్లకు సీసీఐ డిసెంబరు 20 నుంచి ముందుకొచ్చినా వ్యాపారులతో పోటీపడటం లేదు. ఫలితంగా వ్యాపారులు నిర్ణయించిందే ప్రామాణికమవుతోంది. ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్లో వ్యాపారుల చేతిలో పత్తి రైతు చిత్తవుతూనే ఉన్నాడు. ఇదంతా తెలిసినా భాజపా, భారాస నేతలు



పట్టించుకోవడం లేదు. అప్పుడప్పుడు అఖిలపక్ష రైతు సంఘం, వామపక్ష రైతు సంఘాలు మినహాయిస్తే మిగిలిన ప్రధాన పార్టీలు వ్యాపారుల సిండికేట్ నిర్ణయాన్ని ప్రశ్నించకపోవడం వారికి కలిసొస్తోంది. మూడు రోజుల కిందట అదనపు పాలనాధికారి నటరాజ్ ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులోని వాహనాల్లో వచ్చిన పత్తి తేమను పరిశీలిస్తున్న చిత్రమిది. తేమశాతం 8 కంటే ఎక్కువగా ఉండటం లేదు. కానీ వ్యాపారులు ఎక్కువే ఉందని చూపిస్తున్నారు. కొనుగోళ్లు ప్రారంభమైన అక్టోబరు 14న తేమ అధికంగా ఉందనే కారణంతో వ్యాపార వర్గం క్వింటాలుకు రూ.8,300 ధర నిర్ణయించింది. ఆపైన తేమ వచ్చిన ప్రతి పాయింట్కు రూ.83 చొప్పున కోత వేసింది. ఇప్పుడు 8 తేమకు కనీసం రూ.8,300 సైతం చెల్లించడానికి ఇష్టపడని వ్యాపారులు అంతకంటే తక్కువ వస్తే బోనస్ ఇవ్వాల్సి ఉంటుంది కాబట్టి రైతులను మోసం చేస్తున్నారు.

# కళ్లముందే ఆక్రమణ.. అధికారుల కాలయాపన!

సంగారెడ్డి: ఇతరులకు వాడితే తక్షణం చర్యలు తీసుకునే బాధ్యత అధికారులది. నీటి వనరులకు విఘాతం కలిగించేలా చూసినా ఇదే పరిస్థితి. గరిష్ఠ నీటినిల్వ స్థాయి (ఎఫ్టీఎల్) పరిధిలోనూ నీళ్లు లేనప్పుడు పంటలు సాగు చేయాలి. ప్రవాహానికి అడ్డంకులు కల్పించొద్దు. అయితే హత్నూర మండలం ముచ్చర్లలో అసైన్డుతో పాటు, నీటి వనరుకు విఘాతం కలిగించేలా పనులు చేస్తున్నా అధికారులు కనీస చర్యలు తీసుకోవడం లేదు. ముచ్చర్ల పరిధి సర్వే సంఖ్య 98లో 168 ఎకరాల భూమి ఉంది. దీనిలో 49 ఎకరాలను టీఎస్ఐఐసీకి కేటాయించారు. గతంలో కొంత భూమిని తమకు కేటాయించడంతో 86 మంది రైతులు సాగు చేసుకుంటున్నారు. ప్రధాన రహదారి నుంచి రైతులు ఈ భూముల మీదుగా వెళ్లడానికి కాలిబాట ఉండేది. నక్కవాగు ఈ భూమిలో మరోవైపు ఉంది. ఇటీవల కొందరు ఈ అసైన్డ్ భూముల్లో నుంచి దాదాపు 40 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ విషయాన్ని అప్పుడే స్థానిక తహసీల్దారు పద్మావతితో పాటు రెవెన్యూ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లగా.. సర్వే చేసి వాస్తవాలను గుర్తిస్తామన్నారు. అసైన్డు భూమిలో రోడ్డు వేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటి వరకు అలాంటిదేమీ జరగలేదు. దీంతో ఆక్రమణదారులు మరింత రెచ్చిపోతున్నారు. గతంలో వేసిన రహదారిని మరింత బాగా విస్తరించే పనిలో వారు నిమగ్నమయ్యారు. సాగు చేయలేదని చాలా మంది రైతుల నుంచి అసైన్డు భూమిని అధికారులు వెనక్కి తీసుకుంటున్నారు. కానీ ఇక్కడ దర్జాగా తమ సొంత



అవసరాలకు కొందరు అసైన్డును ఆక్రమించి రోడ్డు వేసినా ఇప్పటికీ ఏ చర్యలూ లేకపోవడం గమనార్హం. ఈ అంశాలపై స్థానిక తహసీల్దారు పద్మావతిని వివరణ అడిగేందుకు పలుమార్లు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. నాగేటికుంట అలుగు వద్ద కొన్ని పైపులను ధ్వంసం చేయడంతో పాటు దాని పక్క నుంచే రోడ్డు నిర్మాణం చేపట్టిన విషయాన్ని నీటిపారుదల శాఖ డీఈఈ నాగరాజు దృష్టికి తీసుకెళ్లగా.. తమకు ఇప్పటి వరకు ఈ విషయమై ఫిర్యాదు చేయలేదన్నారు. ఎఫ్టీఎల్ పరిధిలోనూ సాగేతర పనులేవీ చేయకూడదన్నారు. చెట్లను నరికి భూములను చదును చేస్తున్నారనే విషయం తెలియదన్నారు. సిబ్బందిని పంపి క్షేత్రస్థాయిలో పరిశీలించాక స్పందిస్తామన్నారు.

# నిధులు మంజూరు.. తీరేనా ఇబ్బందులు?



ఆదిలాబాద్: జైనథ్ మండలం తరోడ వద్ద వంతెన కుంగి ప్రమాదకరంగా మారడంతో తాత్కాలికంగా అక్కడ వాగులోంచి రాకపోకలు సాగుతుండగా అక్కడే కల్వర్టు నిర్మించి మరో దారి నిర్మించనున్నారు. ఇందుకు రూ.39 లక్షలు కేటాయించారు. ప్రస్తుతానికి కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు వెళుతున్నా భారీ వాహనాలు రాకపోకలకోసం ప్రత్యేక నిధులు కేటాయించి దారిని ఏర్పాటు చేయనున్నారు. మహారాష్ట్రలోని చంద్రపూర్, ఇతర ప్రాంతాల నుంచి బేల, జైనథ్ల మీదుగా వస్తున్న లారీలు, ఇతర భారీ వాహనాలు జైనథ్ మండలం నిరాల, అడ, ఆదిలాబాద్ గ్రామీణ మండల అర్లి(బి), లాండసాంగ్వి మీదుగా ఆదిలాబాద్కు చేరుకుంటున్నాయి. రోడ్డు పాడవుతోందని, ప్రమాదాలు జరుగుతాయని ఆయా గ్రామాల ప్రజలు అడ్డుకుంటుండటంతో వాహనాల రాకపోకలకు ఇక్కట్లు ఏర్పడుతున్నాయి. వంతెన ఏర్పాటు, తాత్కాలిక రహదారి అత్యవసరంగా మారింది. జాతీయ రహదారి కావడంతో నిత్యం మహారాష్ట్ర నుంచి జైనథ్, బేల మీదుగా ఆదిలాబాద్కు వందలాది లారీల రాకపోకలు సాగుతుంటాయి. మహారాష్ట్రలోని పాంఢ్రకవడ ప్రాంతానికి సైతం ఇదే దారి మీదుగా వస్తూ జైనథ్ మండలం భోరజ్ వద్ద నుంచి వాహనాలు పెన్గంగ వైపు వెళతాయి. జైనథ్, బేల మండలాల పరిధిలోకి వచ్చే గ్రామాల్లోని ప్రయాణికులు బస్సుల్లో ఆదిలాబాద్ రావాలంటే ఇదే ప్రధాన రహదారి. ఇక్కడి వారికి బంధుగణం ఎక్కువగా మహారాష్ట్ర నుంచి బస్సులు ఎక్కువగా వస్తుండగా, ఇక్కడి ఆర్టీసీ సైతం మహారాష్ట్రలోని చంద్రపూర్ వంటి ప్రాంతాలకు నిత్యం బస్సులు నడుపుతోంది. అందుకే తరోడ వంతెన కీలకంగా మారింది. వంతెన కుంగి ప్రమాదకరంగా మారడంతో రాకపోకలకు ఆటంకాలు ఏర్పడటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కుంగిన వంతెనపై నుంచి భారీ వాహనాల రాకపోకలు సాగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటికే జాతీయ రహదారి అధికారులు, ఇంజినీరింగ్ నిపుణులు వచ్చి నమూనాలను సేకరించారు. అన్నీ పరీక్షించిన అధికారులు వంతెనపైన భారీ వాహనాల ప్రయాణం ప్రమాదకరమని తేల్చారు. వంతెన పక్కనే ఉన్న తరోడ వాగులో ఇప్పటికే మొరం వేయడంతో కార్లు, ఇతర వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. అదేదారి పక్క నుంచి భారీ వాహనాలు సైతం వెళ్లేలా వాగులో పైపులు వేసి, పైన సిమెంటు కంకర నిర్మించి తాత్కాలిక రహదారి (కల్వర్టు)ని అందుబాటులోకి తేనున్నారు. ఇందుకు రూ.39 లక్షలు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. తాత్కాలిక వంతెన పూర్తయితే భారీ వాహనాల రాకపోకలు మొదలవుతాయి. అయితే అది ఎండాకాలం వరకు నెట్టుకురావచ్చు. వర్షాలు ప్రారంభమైతే అప్పుడు ఏం చేయాలనే దానిపై అధికారుల్లో సందేహం నెలకొంది

# లక్ష్య సాధన చేరువయ్యేనా..



మెదక్:మెదక్ మండలంలో 19 గ్రామపంచాయతీల్లో 613 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. 510 సంఘాలకు 2022-23 ఆర్థిక సంవత్సరంలో ముందుగా రూ.19.31 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఆ తర్వాత రూ.21.83 కోట్లకు, మూడో సారి రూ.24.16 కోట్లకు పెంచారు. ఇప్పటి వరకు రూ.22 కోట్లు అందజేశారు. పాపన్నపేట మండలంలో 850 సంఘాలకు రూ.42.70 కోట్లు లక్ష్యం. రూ.38.96 కోట్లు, ఆ తర్వాత రూ.45.90 కోట్లకు పెంచి చివరకు రూ.42.70 కోట్లు రుణంగా ఇవ్వాలని స్పష్టంచేశారు. ఇప్పటి వరకు 524 సంఘాలకు రూ.35.98 కోట్లు అందజేశారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు అందజేస్తోంది. ఏటా లక్ష్యాన్ని నిర్దేశిస్తూ చేరుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశిస్తుండగా, ఆ దిశగా పంపిణీ చేస్తున్నారు. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెండు, మూడు సార్లు లక్ష్యాన్ని పెంచారు. మరో 28 రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తుండటంతో లక్ష్య సాధనకు సిబ్బంది మల్లగుల్లాలు పడుతున్నారు. జిల్లాలో 13,000 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. అర్హత ఉన్న వారికి రుణాలు ఇస్తున్నారు. వ్యాపార విస్తరణకు, కుటుంబ అవసరాలకు వినియోగించుకుంటున్నారు. కొత్త వాటికీ ఆరు నెలలు కాగానే అందిస్తున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 11,339 సంఘాలకు రూ.584.80 కోట్ల రుణాలు బ్యాంకు లింకేజీ ద్వారా ఇవ్వాలన్నది లక్ష్యం. ఇప్పటి వరకు 8,023 సంఘాలకు రూ.497.48 కోట్లు అందజేశారు. ముందుగా రూ.392 కోట్లను ఇవ్వాలని నిర్ణయించగా, గతేడాది నవంబరు, ఈ ఏడాది ఫిబ్రవరిలో మరోమారు పరిమితి పెంచారు. ఈ మేర మొత్తం రూ.584.80 కోట్లకు చేరింది. ఇప్పటివరకు 85 శాతం మేర పంపిణీ పూర్తయింది. ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు శతశాతం చేరువ కావాలంటే పెంచిన పరిమితి అడ్డంకిగా మారిందని క్షేత్రస్థాయి సిబ్బంది వాపోతున్నారు. సెర్ప్ నుంచే నేరుగా సదరు ఆదేశాలు రావడం గమనార్హం. కొత్తగా సంఘాలు ఏర్పాటు చేసినా వాటి అర్హతకు నిబంధనల ప్రకారం ఆరు నెలల గడువు అవసరం. దీంతో ఈ సారి అర్హత దక్కించుకోలేకపోయాయి. లక్ష్య సాధనకు చాలా చోట్ల సంఘాల సభ్యులను నగదు తీసుకోవాలని ఒత్తిడి తీసుకొస్తుండగా, మరికొన్ని చోట్ల మనుగడలో లేని వాటి వివరాలు సేకరించి పొదుపు చేపట్టేలా యత్నిస్తున్నట్లు సమాచారం. స్వయం సహాయక సంఘాల మహిళలు మొత్తుకుంటున్నా.. చేసేదేమీ లేక రెండోసారి ఇచ్చేస్తున్నారు. 2019 నుంచి తీసుకున్న మొత్తంపై వడ్డీ తిరిగి రాకపోవడంతో అంతగా ఆసక్తి చూపడం లేదు. ఈ విషయమై డీఆర్డీవో ఏపీడీ బీమయ్యను వివరణ కోరగా.. పరిమితి రెండు సార్లు పెరిగిందని, ఎవరికీ అదనంగా రుణం ఇవ్వడం లేదని చెప్పారు.

# కష్టాలు తీర్చేందుకు క్లస్టర్ల పెంపు..

ఆదిలాబాద్ వ్యవసాయం, బెజ్జూరు : రైతులకు వ్యవసాయ సూచనలు, సలహాలు అందించేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం సాగు విస్తీర్ణం మేరకు క్లస్టర్ల వ్యవస్థను ఏర్పాటు చేసింది. అప్పట్లో ఉన్న సాగు భూమి లెక్కల ఆధారంగా అయిదువేల ఎకరాలకు ఒక క్లస్టర్ను ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించారు. ప్రభుత్వం సాగు నీటి వసతి కల్పించడం, పెట్టుబడి సాయం అందించడంతో గతంతో పోలిస్తే విస్తీర్ణం భారీగా పెరిగింది. కానీ క్లస్టర్లను పెంచకపోవడం, సిబ్బందిని నియమించకపోవడంతో ప్రస్తుతం పని చేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులకు పనిభారం పెరిగింది. అదనంగా వ్యవసాయ క్లస్టర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాల వారీగా ప్రస్తుతం సాగయ్యే విస్తీర్ణాన్ని దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి జిల్లాలో అదనంగా మరో 48 క్లస్టర్లు అవసరం ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఉమ్మడి జిల్లాలో 17.79 లక్షల ఎకరాల్లో పంటలు సాగువుతున్నాయి. రైతులకు సంక్షేమ పథకాలు చేరడానికి ప్రభుత్వం క్లస్టర్ల వ్యవస్థను ఏర్పాటు చేసింది. సిబ్బందిని నియమించి, రైతు వేదికలను నిర్మించారు. రైతుబంధు, రైతు బీమా తదితర పథకాలు, పంటల సమగ్ర సర్వే, ఇతర పనులు క్లస్టర్ల పరిధిలో ఉండే వ్యవసాయ విస్తరణ అధికారులే చేయాల్సి ఉంది. ప్రతి రోజు క్లస్టర్ పరిధిలో ఉండే గ్రామాన్ని సందర్శించి, అవగాహన కార్యక్రమాలు, సాగు సలహాలు, సూచనలు చేయాల్సి ఉంటుంది. ప్రారంభంలో రెవెన్యూ లెక్కల ఆధారంగా క్లస్టర్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రైతు వారీగా ఏయే పంటలు, ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నారనే సమాచారం సేకరించడంతో జిల్లాల వారీగా సాగు లెక్కలు పక్కాగా తేలాయి. ఈ లెక్కన అదనంగా క్లస్టర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పట్టా, పోడు, ఇతర భూములను కూడా పరిగణనలోకి తీసుకుంటే



కొంత మంది ఏఈఓల పరిధి పది వేల ఎకరాలు దాటుతోంది. రైతుల వారీగా సమగ్ర సర్వే వానాకాలం, యాసంగి సీజన్ల వారీగా చేయాల్సి ఉంది. కొంత మందికి వేల ఎకరాలు ఉండటంతో పనిభారం ఎక్కువ అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదాహరణకు బెజ్జూరు మండలం ఊట్సరంగపల్లి, కాగజ్నగర్ మండలంలోని మాలిని, కాగజ్నగర్ తదితర క్లస్టర్ల పరిధిలో 13 వేల ఎకరాలకు పైగా సాగు విస్తీర్ణం ఉంది. ఇదే పరిస్థితి ఉమ్మడి జిల్లాలోని అనేక క్లస్టర్లలో నెలకొంది. ప్రతి సీజన్లో రైతుల వారీగా సాగు చేసే పంటల వివరాలను పంట పొలం వద్దకు వెళ్లి ట్యాబ్లో నమోదు చేయాల్సి ఉంది. రైతుబంధు దరఖాస్తులను స్వీకరించి ఆన్లైన్లో నమోదు చేయాలి. రైతుబీమాలో భాగంగా బీమా పరిహారం అందేలా చూడాలి. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ఖాతాలో రైతులకు డబ్బులు జమ కాకపోతే పరిశీలించాలి. పంట ఉత్పత్తుల క్రయ విక్రయాల్లో రైతులను ధ్రువీకరించాలి. పంట కోత ప్రయోగాలు నిర్వహించి, దిగుబడులను అంచనా వేయాలి.

# అన్నదాత ఆశలకు విపత్తి

పెద్దపల్లి:సీజన్ ఆరంభంలో ఆశలు రేకెత్తించిన ధరలు, మధ్యలో పడిపోయినా చివరి నాటికి గతేడాది మాదిరిగా పురోగమిస్తాయనుకున్న అన్నదాతకు నిరాశనే కలిగిస్తున్నాయి. ధర పెరగడం పక్కన బెడితే, ప్రస్తుత ధర నిలబడుతుందా? లేదా? అనే సందేహాల నడుమ పత్తి విక్రయాలకు ఊగిసలాడుతున్నారు. వ్యాపారుల అంచనా ప్రకారం ప్రస్తుత సీజన్లో పండిన పత్తిలో ఇప్పటికీ 40 శాతం వరకు రైతుల ఇళ్ల వద్దే ఉండిపోయింది. రూ.9 వేల నుంచి రూ.10 వేల మార్కుకు చేరుతుందనే ఉద్దేశంతో అన్నదాత వేచి చూస్తుండటంతో మార్కెట్కు తక్కువ పరిమాణంలోనే పత్తి వస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా సీజన్ చివరలో పత్తి ధరలు పడిపోతుండటానికి అధికారులు, వ్యాపారులు కారణాలను అన్వేషిస్తున్నారు. సాధారణంగా పత్తి, ఇతర వ్యవసాయోత్పత్తుల ధరలను ఇక్కడి నుంచి ఎగుమతులు, ఇతర దేశాల నుంచి జరిగే దిగుమతులు ప్రభావితం చేస్తాయి. దేశీయంగా రైతులకు ప్రయోజనం కలిగించేందుకు కేంద్రం పత్తి ఎగుమతి సుంకాన్ని తగ్గించి, దిగుమతులపై ఆంక్షలు విధించింది. అయితే అంతర్జాతీయ విపణిలో ధరలు తక్కువగా ఉండటం, చైనా నుంచి ఆశించిన స్థాయిలో ఆర్డర్లు రాకపోవడం దేశీయ మార్కెట్పై ప్రభావం చూపుతోంది. అలాగే గతానికి భిన్నంగా ఈ ఏడాది దేశవ్యాప్తంగా పత్తి ధరలు ఏకరీతిగానే ఉంటున్నాయి. వివిధ మార్కెట్లలో నాణ్యతను బట్టి ధరలో రూ.100 నుంచి రూ.200 వరకు వ్యత్యాసం ఉంటుంది. కరోనా సమయంలో వస్త్ర పరిశ్రమలో ఉత్పత్తులు నిలిచిపోవడంతో దేశీయంగా పత్తి బేళ్ల నిల్వలు అధికంగా ఉండటం కూడా ప్రస్తుత ధరల అనిశ్చితికి కారణమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఉక్రెయిన్ నుంచి రావాల్సిన పొద్దుతిరుగుడు నూనెల దిగుమతులు నిలిచిపోయాయి.



ఫలితంగా దేశీయంగా నూనెల ధరలు విపరీతంగా పెరిగాయి. దీని ప్రభావం పత్తి గింజలపై కూడా పడింది. గింజల నుంచి నూనె లభిస్తుండటం, మన రాష్ట్రంలోని పత్తి గింజల పరిమాణం ఎక్కువగా ఉండటం కూడా ఈ సీజన్ మొదట్లో పత్తి ధరలు పెరగడానికి కారణమైంది. క్రమంగా ఉక్రెయిన్తో పాటు రష్యా నుంచి కూడా భారీగా పొద్దుతిరుగుడు నూనెలు దిగుమతి అవుతుండటంతో దేశీయంగా నూనెల ధరల స్థిరీకరణ జరిగింది. దీంతో పత్తి గింజల ధరలు పడిపోయాయి. సీజన్ మొదట్లో క్వింటాలు పత్తి గింజల ధర రూ.4500 వరకు పలికింది. ప్రస్తుతం వీటి ధర రూ.3000 నుంచి రూ.3100 వరకే పరిమితం కావడం పత్తి ధరను ప్రభావితం చేస్తోంది. మన వద్ద పండే పత్తిలో 64 శాతం గింజ, 33 శాతం దూది లభిస్తుంది. 3 శాతం తరుగు ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో పత్తి ధర పెరుగుదల కష్టంగానే కనిపిస్తోందని కొనుగోలుదారులు అభిప్రాయపడుతున్నారు.

# ఇక ఒకే చోట సమాచారం



సంగారెడ్డి :2023-24 సంవత్సరానికి పాఠశాలల వివరాలు సేకరిస్తున్నారు. గతేడాది నుంచి యూ డైస్ ప్లస్ (యునిఫైడ్ డిస్టిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్) పేరుతో అమలు చేస్తున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన మొదటి విడత శిక్షణ అంతర్జాలం ద్వారా పూర్తి చేశారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్, గురుకులాలు, కస్తూర్బాలు, ఆదర్శ పాఠశాలల్లో ఏటా యూ డైస్ పేరుతో సమగ్ర సమాచారం సేకరిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలు నమోదు చేశారు. మరిన్ని వివరాలు జోడించి కొన్ని మార్పులు చేయనున్నారు. తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, మౌలిక సమాచారాన్ని సర్కారు, ప్రైవేట్వి ఒకే చోట నమోదు చేస్తారు. పాఠశాలల మూసివేసినా, ప్రారంభించినా వెనువెంటనే నమోదు చేయాల్సి ఉంటుంది. వివరాలు ఒకే చోట కనిపిస్తే ఏ పాఠశాలకు ఏం అవసరం ఉందో కూడా అధికారులు తెలుసుకునే వీలుంటుంది. నిధులు విడుదలకు ఉపయుక్తంగా ఉంటుంది. జాప్యానికి తెర: యూడైస్లో పాఠశాల స్థితిగతులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులే అంతర్జాలంలో నమోదు చేయాలి. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు పరిశీలిస్తారు. అక్కడి నుంచి రాష్ట్ర స్థాయికి వివరాలు పంపాక అనేక తప్పులు దొర్లుతున్నాయి. గతంలో వీటిని సరి చేసుకునేందుకు వీలుండేది కాదు. కొత్త విధానం వల్ల తప్పులుంటే సరిదిద్దుకోవచ్చు. ఈ ఏడాది నమోదు చేసిన వివరాలు ఆధారంగానే 2023-24 విద్యా సంవత్సరానికి పుస్తకాలు, ఏకరూప దుస్తులు మౌలిక వసతులకు నిధులు అందుతాయి. ఈ విధానం వల్ల జాప్యం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటారు. ఈ విధానంతో అన్ని వివరాలు ఒకే చోట ఉంటాయని, దీని వల్ల నిధులు సులువుగా విడుదల అయ్యే అవకాశం ఉంటుందని జిల్లా విద్యాధికారి రాజేశ్ పేర్కొన్నారు.

# అందుబాటులో 'డయాలసిస్' సేవలు

ఆర్మూర్ : ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సర్కారు దవాఖానల్లో అత్యాధునిక సౌకర్యాలను కల్పిస్తున్నది. కార్పొరేట్ దవాఖానలకు దీటుగా ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన సేవలను అందిస్తున్నది. పలు దవాఖానల్లో అత్యవసర సేవలను సైతం అందుబాటులోకి తీసుకువచ్చింది. ముఖ్యంగా డయాలసిస్ రోగులకు సమీప దవాఖానల్లో కేంద్రాలను ఏర్పాటుచేసి వారికి ఉపశమనం కలిగించింది. ఇందులో భాగంగా ఆర్మూర్ వంద పడకల దవాఖానలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయగా.. జనవరి 5న స్థానిక ఎమ్మెల్యే జీవన్రెడ్డి ప్రారంభించారు. ప్రారంభించిన నెలరోజుల వ్యవధిలో 381 మంది డయాలసిస్ రోగులకు సేవలు అందించడం గమనార్హం. ప్రస్తుతం కేంద్రంలో 32 మంది చికిత్స పొందుతున్నారు. డయాలసిస్ రోగికి వారంలో రెండు నుంచి మూడు సార్లు రక్తం శుద్ధి చేస్తున్నారు. ఒక్కో రోగికి ఒకసారి డయాలసిస్కు నాలుగు గంటల సమయం తీసుకుంటున్నారు. దవాఖానలో మొత్తం ఐదు మిషన్లను ఏర్పాటు చేయగా..ప్రతిరోజూ ఉదయం 7 నుంచి రాత్రి 8గంటల వరకు మూడు షిఫ్ట్లల్లో డయాలసిస్ రోగులకు సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగా కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ కేంద్రం వరంలా మారింది. ఆర్మూర్ ప్రభుత్వ



దవాఖానలో డయాలసిస్ సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో స్థానికంగా ఉన్న రోగులకు ఎంతో ఉపయోగకరంగా మారింది.గతంలో నిజామాబాద్, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. వ్యయప్రయాసలతో వెళ్లి డయాలసిస్ చేయించుకున్న రోగులు ఇప్పుడు ఆర్మూర్ ప్రభుత్వ దవాఖానలోనే వైద్యసేవలను పొందుతున్నారు.ఆర్మూర్తో పాటు బాల్కొండ, మెట్పల్లి ప్రాంతాల నుంచి కూడా వ్యాధిగ్రస్తులు ఆర్మూర్కు వచ్చి డయాలసిస్ చేయించుకుంటున్నారు.

## జోరున జీరో వ్యాపారం..

# రెట్టింపు ధరలకు విక్రయాలు



పిడుగురాళ్ల,:ఎలాంటి పన్నులు చెల్లించకుండా జిల్లాలో పురుగు మందుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. బిల్లులు లేకుండా ఇతర రాష్ట్రాల నుంచి పురుగుమందులను కొంతమంది దిగుమతి చేసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. ప్రైవేట్ పార్శిల్ సర్వీసులు, కార్గో సర్వీసులను మార్గాలుగా ఎంచుకొని యథేచ్ఛగా వివిధ కంపెనీల పురుగుమందులను తరలిస్తున్నారు. వాస్తవంగా ఏదైనా కంపెనీ పురుగుమందు మార్కెట్‌లో విక్రయించాలంటే నిబంధనల ప్రకారం 18 శాతం జీఎస్టీని చెల్లించి విక్రయించాలి. కానీ అక్రమ మార్గాలను ఎంచుకొన్న కొందరు ఏటా రూ.కోట్ల మేర పన్ను రూపంలో చెల్లించాల్సిన సొమ్ముకు ఎగనామం పెడుతున్నారు. పిడుగురాళ్ల పట్టణంలో ఓ ప్రైవేట్ పార్శిల్ కార్యాలయానికి ఆదివారం పది కేసులు పురుగుమందులు వచ్చాయి. అదే సమయంలో అక్కడ ఉన్న పురుగుమందుల కంపెనీ ప్రతినిధి చూసి వ్యవసాయ అధికారులకు సమాచారం ఇచ్చారు. వారు పరిశీలించగా పురుగుమందులకు ఎలాంటి బిల్లులు లేవని తేలింది. బయటకు దొరక్కుండా పెద్దమొత్తంలో బిల్లులు లేకుండా పురుగుల మందులను తీసుకొస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే వారిపై చర్యలు తీసుకోవాల్సిన నిఘా అధికారులు నిద్ర నటిస్తున్నారు. పల్నాడు ప్రాంతంలో ఏటా రూ.కోట్ల పురుగుమందులను బిల్లులు లేకుండా ఇతర రాష్ట్రాల యథేచ్ఛగా దిగుమతి చేసుకుంటున్నారు. రెండేళ్ల క్రితం పిడుగురాళ్లలోని ఓ పార్శిల్ ఆఫీసుకు వచ్చిన పురుగు మందులకు బిల్లులు లేవని గుర్తించి వాటిని సీజ్ చేశారు. బయటపడకుండా జాగ్రత్తలు తీసుకుంటూ పెద్దమొత్తంలోనే జీరో వ్యాపారం జరుగుతోంది. దానికి కొందరు వ్యవసాయ అధికారులు, రాజకీయ నాయకులు అండదండలు పుష్కలంగా ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో పల్నాడు ప్రాంతంలోని ఓ దుకాణానికి తనిఖీలకు వెళ్లిన వ్యవసాయ అధికారులు తూతూమంత్రంగా తనిఖీలు చేశారు. అదే దుకాణంలో తనిఖీలు సక్రమంగా ఉంటే రూ.30- 40 లక్షల విలువ చేసే బిల్లులు లేని పురుగుమందులు దొరికి ఉండేవని ఆరోపణలు ఉన్నాయి. ఆ దుకాణ యజమాని ఎవరైనా తనిఖీలకు వెళితే పెద్దమొత్తంలో డబ్బులు ముట్టజెబుతూ అధికారులను మచ్చిక చేసుకుంటున్నాడన్న ఆరోపణలున్నాయి. డబ్బులకు ఆశపడ్డ అధికారులు అక్రమ వ్యాపారాన్ని చూసీచూడనట్లు వదిలివేస్తున్నారు. జిల్లాలో పండించే ప్రధాన వాణిజ్య పంటలకు వ్యాప్తి చెందే తెగుళ్ళు, క్రిమి కీటకాలు నివారణకు పెద్దమొత్తంలో పురుగుమందులు రైతులు వాడుతుంటారు. రైతుల్లో ఎక్కువ మంది నిరక్షరాస్యులు కావడంతో, దీన్ని ఆసరాగా చేసుకొని కొందరు వ్యాపారులు సులువుగా సంపాదిస్తున్నారు. ఈ ఖరీఫ్‌లో సాగు చేసిన మిరప పంటపై వ్యాపించే పురుగు నివారణకు వాడే పురుగుమందును రెట్టింపు ధరకు అమ్మి రైతులను దోచుకున్నారు. రైతులు అడిగితే మీ కోసం ఇతర రాష్ట్రాల నుంచి తెప్పిస్తున్నామని బుకాయించారు. జీరో వ్యాపారం ప్రధానంగా గురజాల పట్టణంలో నాలుగు దుకాణాలు, చర్లగుడిపాడు, అంబాపురం, దాచేపల్లి, వినుకొండలో రెండు దుకాణాలు, నరసరావుపేటలో మూడు దుకాణాల్లో, చిలుకలూరిపేటలో ఒక దుకాణం, విప్పర్ల రెడ్డిపాలెం ప్రాంతాల్లో భారీఎత్తున జరుగుతున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జీరో వ్యాపారాన్ని కట్టడి చేయాల్సి ఉంది.

# ఉప్పునీటితో అన్నదాతకు ముప్పు



రాజోలు: మట్టపర్రు, శివకోటి సరిహద్దులో వేపచెట్టు మీడియం డ్రెయిన్‌ను ఆనుకుని రొయ్యల చెరువులు పంట చేలు, కొబ్బరి తోటల పక్కనే ఉప్పునీటి చెరువులు తవ్వి రొయ్యల సాగు చేయడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. ఆక్వా చెరువుల్లో కెమికల్స్‌తో కూడిన కలుషిత నీటిని కాలువల్లోకి వదలడంతో వరి, కొబ్బరికి ముప్పువాటిల్లుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిపై అధికారులకు పలుమార్లు వినతులు, ఫిర్యాదులు చేస్తున్నా అడ్డుకట్ట వేయడంలేదని వాపోతున్నారు. రాజోలు నియోజకవర్గ పరిధిలో తీరంలోనేగాక మూడు పంటలు పండే భూములున్న పచ్చని పొలాల్లోకి ఉప్పునీరు, కలుషిత నీరు చేరు తోంది. రొయ్యల పట్టుబడి అయిన తర్వాత చెరువుల్లోని రసాయన మందులతో కలుషితమైన వ్యర్థ నీటిని కాలువలు, బోదెలు, మురుగు కాలువల్లోకి మళ్లిస్తున్నారు. పంట దిగుబడులు తగ్గడం తదితర సమస్యలతో రైతులు నష్ట పోతున్నారు. భూములు కూడా నిస్సారంగా మారడంతో ఆందోళన చెందుతున్నారు. రాజోలు పరిధిలోని చింతలపల్లి, మలికిపురం మండలంలోని వేపచెట్టు మధ్య తరహా మురుగు కాలువలోకి రొయ్యల చెరువుల్లోని రసాయన మందుల కలుషిత నీటిని విడిచి పెడుతున్నట్లు గతంలో రైతులు అధికారులకు ఫిర్యాదు కూడా చేశారు. ప్రధానంగా చింతలపల్లి(పోతు మట్ల), బి.సావరం, చెన్నడం, విశ్వేశ్వరాయపురం, లక్కవరం, మట్టపర్రు, శివకోటి, మేడిచర్లపాలెం గుడిమెళ్లంక, గూడపల్లి, తదితర గ్రామాల్లో ఇటీవల ఆక్వా సాగు బాగా విస్తరించింది. ఆ చెరువుల్లోని కలుషిత వ్యర్థ నీరంతా కాలువలు , బోదెల ద్వారా కాలువల్లోకి చేరుతోంది. దాళ్వా చేలకు పూర్తి స్థాయిలో నీరందించేందుకు కూడా వేపచెట్టు మీడియం డ్రెయినుకు (క్రాస్‌బండ్) అడ్డుకట్టలు వేసి అందులోని నీటిని పి.గన్నవరం ప్రధాన పంట కాలువలోకి మళ్లించి వరి చేలకు సాగు నీటిని అందిస్తున్నారు. అంటే ఆక్వా కలుషిత నీటితో కూడిన డ్రెయినులోని నీటిని నేరుగా పంట చేలకు అందిస్తున్నట్లేనని రైతులు వాపోతున్నారు. శంకరగుప్తం మేజరు కాలువలోని ఉప్పు నీటి ప్రభావం వల్ల పలు తీర గ్రామాల్లో కొబ్బరి తోటలు నాశనమవుతున్నాయి. గుడిమెళ్లంక, రామరాజు లంక తదితర గ్రామాల్లో కూడా ఆక్వా కలుషిత నీటిని గన్నవరం ప్రధాన పంట కాలువలోకి మళ్లిస్తున్నారని రైతులు చెబుతున్నారు. ఆక్వా చెరువుల్లోని కలుషిత నీటిని నిబంధనలకు విరుద్ధంగా పంటకాలువల్లో రాత్రులు భారీ ఇంజిన్లతో వదిలేస్తున్నారు. ఆక్వా చెరువులు పట్టుబడి అనంతరం కలుషిత నీటిని ప్రత్యేక రిజర్వు ట్యాంకులలో శుద్ధి చేసిన కాలువల్లోకి వదలాలనే నిబంధనలు ఉన్నా ఎక్కడా అమలు కావడంలేదు.

# పెరిగిన భారం.. తొలగని వ్యర్థం



పాలమూరు:పురపాలిక పారిశుద్ధ్య కార్మికులు పట్టణాల్లోని వార్డుల్లో మాత్రమే పనిచేయాలి. మురుగు కాల్వల్లో పూడిక తొలగించడం, రహదారులు, వీధులు శుభ్రం చేయడం, వ్యర్థాలను డంపింగ్ యార్డుకు చేర్చడం వారి విధులు. నాలుగేళ్ల క్రితం వరకు ఇలాగే పనిచేసేవారు. కొత్త పురపాలక చట్టం వచ్చాక పరిస్థితి మారిపోయింది. పురపాలక వార్డులతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లోనూ రోజూ పారిశుద్ధ్య చర్యలు చేపట్టాల్సి రావడంతో పరిధి, పని భారం పెరిగింది. కార్మికుల కొరత తీవ్రమై శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నిత్యం మల్లగుల్లాలు పడుతున్నారు. పారిశుద్ధ్య పనుల పరిధిని విస్తరించిన ప్రభుత్వం అందుకు అనుగుణంగా పురపాలక పారిశుద్ధ్య విభాగంలో కార్మికుల సంఖ్య పెంచకపోవడం ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతోంది. జిల్లాకేంద్రంలో 18 వరకు ప్రభుత్వ పాఠశాలలు, ఒక జనరల్ ఆసుపత్రి, మూడు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆర్టీసీ బస్టాండు, జడ్పీ భవనం, జిల్లా పోలీసు కార్యాలయం, కొత్త కలెక్టరేట్ ఇలా 15వరకు ప్రభుత్వ శాఖల కార్యాలయాలు ఉన్నాయి. ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాల్లో పారిశుద్ధ్య చర్యలు, ఇతర పనులకు స్వీపర్లు, వాచ్‌మెన్లు, అటెండర్లు ఉంటారు. దాదాపు ప్రతి ప్రభుత్వ కార్యాలయం, ఆసుపత్రిలో ఈ మూడు పోస్టుల్లో నాల్గో తరగతి సిబ్బంది ఉన్నారు. అక్కడి పారిశుద్ధ్య పనులు వాళ్లే చూసుకునేవారు. ఇందుకు ప్రత్యేకంగా నిధులు కూడా కేటాయిస్తారు. పారిశుద్ధ్య పనులను పురపాలిక సిబ్బందితో చేయిస్తుండటంతో ప్రభుత్వ కార్యాలయాల స్వీపర్లు, అటెండర్లు ఆ విధుల నుంచి తప్పించుకుంటున్నారు. ప్రత్యేక గ్రేడు పురపాలిక మహబూబ్‌నగర్‌లోని 49 వార్డుల పరిధిలో 2,21,600 మంది జనాభా, 56,500 నివాసాలు ఉన్నాయి. పారిశుద్ధ్య పనుల పరిధి పెరిగి సిబ్బంది కొరత ఏర్పడటంతో వార్డుల్లో ముఖ్యంగా విలీన గ్రామాల్లో చెత్త పేరుకు పోతోంది. ఉన్న తక్కువ మంది స్వీపర్లు, కామాటీల్లో కొందరిని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాల్లో పనులకు పంపిస్తున్నారు. మిగిలిన అతి కొద్ది మందితో పట్టణ వీధుల్లో పారిశుద్ధ్య చర్యలను నెట్టుకు రావాల్సి వస్తోందని శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వాపోతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలతో పాటు పట్టణంలోని వీధుల్లో పారిశుద్ధ్య చర్యలకు 700 మంది వరకు కార్మికులు ఉండాలి. ప్రస్తుతం 442 మందే కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలోశాశ్వత ప్రాతిపదికన పనిచేస్తున్న కార్మికులు 197మందే. 20 మందివరకు ఇటీవల పదవీ విరమణ పొందారు. ఫలితంగా విలీన గ్రామాల్లో వారానికి ఒకసారి కూడా చెత్త తొలగించలేని దుస్థితి నెలకొంది.

# సుజలం... ప్రాజెక్టులు పూర్తయితేనే సఫలం



రాజమహేంద్రవరం:అఖండ గోదావరి తీరప్రాంతం గల జిల్లాలో నదీ పరివాహక ప్రాంతాలకు జలాలు పూర్తిస్థాయిలో అందక పురపాలికల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నదిని ఆనుకుని ఉన్న చారిత్రక నగరమైన రాజమహేంద్రవరంలో ఇప్పటికీ శివారు ప్రాంతాల వారికి గోదావరి నీరు అందడం లేదు. మరోవైపు జిల్లాలో పురపాలికలైన నిడదవోలు, కొవ్వూరులో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఇక్కడ నదీ జలాలు అందించేందుకు తలపెట్టిన ప్రాజెక్టులు ఇంకా కొనసాగుతున్నాయి. జిల్లాలో కొవ్వూరు, నిడదవోలు పురపాలికల్లో గోదావరి నీటిని శుద్ధి చేసి నేరుగా ఇంటింటికీ సరఫరా చేసే నిమిత్తం గత ఏడాది ప్రాజెక్టు ప్రారంభించారు. ఓ సంస్థ ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకొని పనులు ప్రారంభించింది. ఏకకాలంలో కొవ్వూరులో రూ.50.89 కోట్లు, నిడదవోలులో రూ.49.84 కోట్లతో పనులు ప్రారంభించారు. వీటిలో 70 శాతం నిధులను బ్యాంకులు రుణాలు అందజేయగా, 30 శాతం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంటుంది. ప్రాజెక్టు పూర్తైన తర్వాత పురపాలికలు ఏడేళ్లు పాటు నిర్వహణ నిమిత్తం ఏడాదికి సుమారు రూ.9 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. రాజమహేంద్రవరంలో అన్ని డివిజన్లలో రెంటు పూటలా తాగునీటిని అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ప్రస్తుతం కొన్ని డివిజన్లలోనే పూర్తిస్థాయిలో అందిస్తున్నారు. నగరంలో ప్రతీ రోజూ గోదావరి నీటిని శుద్ధి చేసిన తర్వాత 75 ఎంఎల్‌డీ విడుదల చేస్తున్నారు. శివారు ప్రాంతాల్లో ఇంకా ట్యాంకులపై ఆధార పడాల్సిన పరిస్థితి. మరోవైపు 2028 నాటికి అప్పటి జనాభా ప్రకారం 100 ఎంఎల్‌డీ నీటిని అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. అందుకోసం సుమారు రూ.60 కోట్ల మేర నిధులు విడుదల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కేటాయించిన నిధులతో గోదావరి నీటిని సేకరించేందుకు ప్రత్యేక పైపులైన్ ఏర్పాటు చేస్తారు. నీటిని శుద్ధి చేసేందుకు ప్రత్యేక ప్లాంటు నిర్మించాల్సి ఉంటుంది. కొవ్వూరు పురపాలికలో గోదావరి పక్కనే ఉండడంతో పైపులైన్ దూరం తగ్గిపోతుంది. నిడదవోలుకు మాత్రం విజ్జేశ్వరం ప్లాంటు నుంచి నీటిని సేకరించాల్సి ఉంటుంది. అందుకోసం పది కిలోమీటర్లు మేర పైపులైన్లు వేస్తున్నారు. కొవ్వూరులో 8,506, నిడదవోలు 8,869 కొళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అందుకోసం ప్లాంటు నిర్మాణంతోపాటు రిజర్వాయర్లు, తాగునీటి పంపింగ్ స్టేషన్లు నిర్మించాల్సి ఉంది. జిల్లాలో కొవ్వూరు, నిడదవోలులో గోదావరి నీరు అందించేందుకు తలపెట్టిన ప్రాజెక్టులు వచ్చే ఏడాదికి కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం బోర్ల ద్వారా తాగునీటిని అందిస్తున్నాం. ప్రాజెక్టులు పూర్తైతే గోదావరి నీరు అందుతుంది. మరోవైపు రాజమహేంద్రవరంలో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రతిపాదిత పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం.

# ఎన్జీటీ నిఘా.. జరిమానా బెంగ..?




అమలాపురం :పర్యావరణ నిబంధనలు, మార్గదర్శకాలు పాటించని మున్సిపాలిటీలపై ఎన్జీటీ భారీగా అపరాధ రుసుం విధిస్తోంది. జిల్లాలోని పురపాలక సంఘాల్లో ఎన్జీటీ మార్గదర్శకాల అమలుపై దృష్టి సారించాల్సిన పరిస్థితి ఉంది. అపరాధ రుసుం నుంచి తప్పించుకునేందుకు పర్యావరణహిత కార్యక్రమాల అమలుకు చర్యలు చేపట్టాలి. జాతీయ హరిత ట్రైబ్యునల్ అధికారులు ఎన్నో ఏళ్లనుంచి పట్టణాల్లో చెత్త నిర్వహణ, తడి చెత్తతో ఎరువు, బయోగ్యాస్ తయారీ, బయోమైనింగ్ వంటి పర్యావరణహిత కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఇటీవల వారు మార్గదర్శకాల అమలుచేయని కొన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను గుర్తించి రూ.కోట్లలో అపరాధ రుసుం విధించారు. అప్పటినుంచి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ అధికారులు మార్గదర్శకాలను అమలుచేయాలని, అశ్రద్ధచేస్తే అపరాధ రుసుం తప్పదని కార్పొరేషన్, మున్సిపల్ కమిషనర్లను హెచ్చరించారు. డంపింగ్‌యార్డుల్లో అధ్వానంగా ఉన్న వ్యర్థాల గుట్టలను శుభ్రం చేయించి శాస్త్రీయ పద్ధతిలో బయోమైనింగ్ చేసేందుకు టెండర్లు పిలిచారు. ఇళ్లనుంచి సేకరించిన చెత్తను వేరుచేయడంతోపాటు తడి చెత్తతో ఎరువు తయారీ యూనిట్లను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అటకెక్కిన బయోగ్యాస్, మానవ వ్యర్థాల శుద్ధి యూనిట్లను పునరుద్ధరించాలి. ఆటోల ద్వారా రోజువారీ సేకరించిన చెత్తను లెక్కించేందుకు కాటా పెట్టించి దస్త్రాల్లో నమోదు చేయాలి. దిల్లీ నుంచి ఎన్జీటీ అధికారులు జిల్లాలోని మున్సిపాలిటీలలోని డంపింగ్‌యార్డుల్లో బిగించిన సీసీ కెమెరాల ద్వారా మార్గదర్శకాల అమలు తీరును నిశితంగా పరిశీలించనున్నారు. ఇవేమీ పాటించని అమలాపురం పురపాలక సంఘానికి జరిమానా పడుతుందా.. అని అధికారులు మథనపడుతున్నారు.

# ఇళ్లు పూర్తయినా.. విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వని వైనం



చిత్తూరు :రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన లేఔట్లలో కొన్నిచోట్ల గృహ నిర్మాణాలు పూర్తయినా విద్యుత్తు సదుపాయం లేక ప్రజలు చిమ్మచీకట్లోనే కాలం వెళ్లదీయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ బాధ నుంచి తప్పించుకునేందుకు పలువురు అద్దె ఇళ్లలోనే నివసిస్తున్నారు.. మరికొన్ని ప్రాంతాల్లో కొంతవరకు కనెక్షన్లు ఇవ్వడంతో అక్కడి నుంచి దూరంగా ఉన్న లబ్ధిదారులు సొంతంగా తీగలు ఏర్పాటు చేసుకుం టున్నారు. ఉన్నతాధికారులు తరచూ నిర్వహిస్తున్న సమీక్షల్లో త్వరితగతిన విద్యుత్తు సౌకర్యం కల్పించాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశిస్తున్నా ఫలితం లేదు. 'నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు' పథకం కింద ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2020 డిసెంబరులో అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేశారు. మొదటి దశలో 1.85 లక్షల ఇళ్లు మంజూరయ్యాయి. సీసీ రోడ్లు, మురుగు కాలువలు, విద్యుత్తు స్తంభాలు, నియంత్రికల ఏర్పాటుకు రూ.1,438.54 కోట్ల వ్యయమవుతుందని భావించారు. లేఔట్లు వేసిన తర్వాత కొన్ని సౌకర్యాలైనా కల్పించాల్సి ఉండగా నిధుల లేమి కారణంగా సంబంధిత శాఖలు నామమాత్రంగా పనులు చేపడుతున్నాయి. చిత్తూరు, పలమనేరు, పూతలపట్టు నియోజకవర్గాల్లో ఇప్పటికీ ఆ ప్రాంతాలకు వెళ్లేందుకు సరైన రోడ్డు సౌకర్యం లేదు. మరికొన్నిచోట్ల మోటార్లు లేకపోవడంతో లబ్ధిదారులు ట్యాంకరుకు రూ.400- రూ.1,000 ఖర్చు చేయాల్సి వస్తోంది. పట్టాలు తీసుకున్న పేదలంతా ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలని రెండేళ్లుగా అధికారులు ఒత్తిడి పెంచుతూనే ఉన్నారు. దీంతో క్షేత్రస్థాయిలోని వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల వెంట పడుతున్నారు. ఇల్లు కట్టుకోకుంటే పట్టా రద్దు చేస్తామని హెచ్చరిస్తుండటంతో పేదలు డబ్బులు లేకున్నా అప్పు చేసి నిర్మాణాలు మొదలు పెడుతున్నారు. ఈ స్థాయిలో ఒత్తిడి తెస్తున్నప్పుడు అంతే వేగంగా విద్యుత్తు, రోడ్లు, మురుగు కాలువలు నిర్మించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అందుకు భిన్నంగా వ్యవహరిస్తుండటంతో పేదలు చిక్కుల్లో పడుతున్నారు. ఒక్కో ఇంటికి విద్యుత్తు కనెక్షన్ ఇవ్వడానికి రూ.98 వేలు- రూ.1.32 లక్షల వ్యయమవుతుందని ఆ శాఖ అధికారులు అంచనా వేశారు. పలమనేరు, కుప్పం, చంద్రగిరి, పూతలపట్టు, సత్యవేడు, సూళ్లూరుపేట, చంద్రగిరి నియోజకవర్గాల్లోని కొన్ని లేఔట్లలో ఇప్పటికీ విద్యుత్తు స్తంభాలే రాలేదు. మరికొన్నిచోట్ల వచ్చినా ఓ మూలన ఉంచేశారు. పలు ప్రాంతాల్లో స్తంభాలు వేసినా విద్యుత్తు నియంత్రికలు లేకపోవడంతో జగనన్న కాలనీల్లో వెలుగులు కనిపించడంలేదు. విద్యుత్తు కనెక్షన్ల గురించి సిబ్బందిని అడిగితే రావడంలేదని సమాధానం ఇస్తున్నారు. ఏపీఎస్పీడీసీఎల్ అధికారులు మాత్రం ఇల్లు కట్టుకున్న వ్యక్తులందరికీ కనెక్షన్లు ఇచ్చామని చెబుతున్నారు.

# వేసవికి ముందే అగ్నిప్రమాదాలు



తిరుపతి(మంగళం): వేసవిలో సంభవించే అగ్ని ప్రమాదాలు అరికట్టడానికి అటవీశాఖ ముందస్తు ప్రణాళికలు చేస్తోంది. అయితే గత కొన్ని సంవత్సరాలుగా అలాంటి కార్యక్రమాలు నామమాత్రంగానే చేస్తూ వస్తోంది. ఇందుకు నిధుల లేమి కారణమని అధికారులు చెబుతున్నారు. సాధారణంగా ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మే నెలల్లో వర్షాలు కురవక పోవడం, ఎండలు తీవ్రంగా మారడంతో అడవుల్లో తరచూ అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అటవీశాఖ అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఏపుగా పెరిగిన బోదగడ్డి తొలగింపు, రాలిన ఎండి ఆకులు తొలగించడం, ఫైర్‌లైన్లు ఏర్పాటు చేస్తుంటారు. అడవులను విడగొడుతూ ఏర్పాటు చేసే ఫైర్‌లైన్లు కీలకపాత్ర పోషిస్తాయి. ఎండిన ఆకులను, బోదగడ్డిని ఫైర్ లైన్ మధ్యభాగంలోకి చేర్చి కాల్చేస్తారు. ఈ కారణంగా ఫైర్‌లైన్‌కు ఫైర్‌లైన్‌కు మధ్యలో ఒకవేళ అగ్ని ప్రమాదం సంభవించినా మంటలు మరో ప్రదేశానికి విస్తరించకుండా ఉపకరిస్తాయి. ఇంతటి ప్రాధాన్యమున్న పనులు అటవీశాఖ ఇప్పటి వరకు ప్రారంభించలేదు. మంటలు ఆర్పేందుకు గతంలో గ్రీన్, ఫైర్ ప్రొటెక్షన్ ఫోర్స్ పేర్లతో ఔట్ సోర్సింగ్ పద్ధతిపై యువకులను నియమించుకునేవారు. వారితో సంచార దళాలు ఏర్పాటు చేసి, నిరంతర పహార కాస్తూ, అగ్ని ప్రమాదాలు జరగకుండా చూసుకునేవారు. కొన్ని సంవత్సరాలుగా ఇలాంటి ముందస్తు జాగ్రత్త చర్యలు, సిబ్బంది నియామకాలు చేపట్టడంలేదు. సాధారణగా మార్చి నెలాఖరు, ఏప్రిల్‌లో సంభవించాల్సిన అగ్ని ప్రమాదాలు ఫిబ్రవరి నుంచే ప్రారంభమయ్యాయి. గతనెల చివర మంగళం సమీపంలోని అటవీ ప్రాంతంలో సంభవించిన అగ్ని ప్రమాదం కారణంగా వందల ఎకరాలు అడవి అగ్నికి ఆహుతయ్యాయి. రామచంద్రాపురం, తిరుపతి రూరల్ మండలం, చంద్రగిరి, పాకాల మండలాల పరిధిలోని అడవులు సైతం కాలి బూడిదయ్యాయి. అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు ఆధునిక యంత్ర సామగ్రిని సమకూర్చుకుంటున్నట్టు గతంలో అటవీశాఖ అధికారులు చేసిన ప్రకటన అమలు కాలేదు. మంటలు అదుపు చేయడానికి రసాయనాలను వెదజల్లే పరికరాలు కొనుగోలు చేస్తున్నట్టు గతంలో ప్రకటించారు.

# జగనన్న లేఔట్లలో ఇంటి గోడలు కూల్చివేత



తిరుపతి:ఈ చిత్రంలో కనిపిస్తున్నవి చంద్రగిరి మండలం ఎం.కొత్తపల్లె వద్ద ఉన్న జగనన్న కాలనీలో నిర్మించిన ఇళ్లలో నాణ్యత లేదని కూల్చేసిన తరువాత మిగిలిన పునాదులు. 2023 సంక్రాంతి నాటికి గృహప్రవేశాలకు ఇళ్లను సిద్ధం చేయాలని ప్రభుత్వం ఒత్తిడి చేయడంతో గుత్తేదారులను ఒప్పించి లేఔట్ ప్రారంభంలో కొన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించారు. బలహీనమైన పునాదులు, మందం లేని గోడలు నిర్మించడంతో నాణ్యత లోపం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఇళ్లతో పోల్చితే లేఔట్‌లోని మిగిలిన వాటి అక్రమాలు బయట పడతాయనే ఆలోచనతో గోడల దశలో ఉన్న ఐదు ఇళ్లను కూల్చేశారు. తిరుపతి నగరంలోని పేదల కోసం ఎం.కొత్తపల్లె వద్ద 200 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి లేఔట్‌ను సిద్ధం చేసి 8,150 మందికి లాటరీ పద్ధతిలో పట్టాలు అందజేశారు. ప్రభుత్వం ప్రకటించి రూ.1.80 లక్షలతో పునాది దశ పనులకే సరిపోతుండడంతో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి ఆసక్తి చూపలేదు. ఈ నేపథ్యంలో లేఔట్‌లో ఇళ్ల నిర్మాణానికి ముగ్గురు గుత్తేదారులు ముందుకొచ్చి పనులు ప్రారంభించారు. ఇప్పటి వరకు 5 వేల ఇళ్లకు పునాదులు వేశారు. ఒక్కో పునాదికి రూ.60 వేల వరకు బిల్లులు మంజూరు కావడంతో ఇక పనులు చేయడం కష్టంగా భావించి గుత్తేదారులు వెనుకడుగు వేసినట్లు సమాచారం. రూ.1.80 లక్షల్లో పునాది దశకే రూ.60 వేలు బిల్లులు చెల్లిస్తే.. మిగిలిన నిర్మాణాలు రూ.1.20 లక్షల్లో పూర్తి చేయడం అసాధ్యమని గుత్తేదారులు భావించి పనులకు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# రూ.కోట్ల విలువైన భూములకు రక్షణ కరవు

నర్సాపూర్: రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్న రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూములకు రక్షణ కరవైంది. ఆక్రమణలకు గురవుతున్న భూములను అధీనంలోకి తీసుకుంటున్న అధికారులు అంతటితో వారి పని ముగిసిందన్నట్లు వ్యవహరిస్తున్నారు. తరవాత వాటిపై నిఘా పెట్టడం లేదు. సూచిక బోర్డులు తొలగిపోతున్నా పట్టించుకోవడం లేదు. గతంలో కొన్నింటికి ప్రభుత్వ నిధులతో కంచెలు ఏర్పాటు చేశారు. వాటిని సైతం అక్రమార్కులు తొలగించేస్తున్నారు. సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని నత్నాయిపల్లిలో ఆచార్య జయశంకర్ వ్యవసాయ పరిశోధనా స్థానానికి సమీపంలో 2011 నవంబరు 14న భూ కొలతల శాఖ జిల్లా అధికారులు సర్వే సంఖ్య 113లో భూములు సర్వే నిర్వహించారు. ఇందులో 77.04 గుంటల ప్రభుత్వ భూమిని సర్వే చేశారు. చుట్టుపక్కల ఉన్న 113-2, 113-3 సర్వే సంఖ్యలోని భూముల సర్వేనూ చేపట్టి వాటికి హద్దులు నిర్ణయించారు. ఆ తరవాత సమగ్ర సర్వేలో మొత్తం 31.07 ఎకరాల మిగులు భూమి బయట పడింది. దీంతో ఆ భూమి ప్రభుత్వానిదిగా పేర్కొంటూ రెవెన్యూ అధికారులు సూచిక బోర్డులు పాతారు. కొందరు ఈ భూములపై కన్నేసి అధీనంలోకి తెచ్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. హద్దుల ఏర్పాటుకు సిమెంటు స్తంభాలను పాతారు. రెవెన్యూ అధికారులకు సమాచారం అందడంతో వారు వెళ్లి వాటిని కూల్చివేశారు. తొలగించిన సూచికల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయించారు. ఇలా మూడు నాలుగుసార్లు సూచికలను సైతం అక్రమార్కులు తొలగించేశారు. ఇక్కడ ఎకరం భూమి రూ.కోటి పలుకుతోంది. దీంతో అందరి కన్ను వాటిపైనే పడింది. తూప్రాన్ మార్గంలో 79 సర్వే సంఖ్యలో సుమారు అయిదెకరాల భూమిని స్వాధీనం చేసుకొని చుట్టూ కంచెను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ సూచిక బోర్డులు పెట్టారు. ప్రస్తుతం ఈ భూమి విలువ రూ.10 కోట్ల



వరకు ఉంటుంది. తరవాత పర్యవేక్షణ లేకపోవడంతో కొందరు గతంలో ఆక్రమణకు యత్నించారు. వారిపై పోలీసు కేసు సైతం నమోదైంది. నర్సాపూర్‌లోని ఆర్టీసీ బస్‌డిపో వెనకాల అయిదెకరాల ప్రభుత్వ భూమిని గుర్తించగా.. దాని విలువ రూ.10 కోట్ల వరకూ ఉంటుంది. దీనికి కంచెతోపాటు అక్కడక్కడా సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సూచిక బోర్డులు ధ్వంసమైనా పట్టించుకోవడం లేదు. పట్టణంలోని సర్వే సంఖ్య 79లో అత్యంత విలువైన స్థలాలను హైదరాబాద్, తూప్రాన్ మార్గాల్లో రెవెన్యూ అధికారులు స్వాధీనపరుచుకున్నా వాటిపై పర్యవేక్షణ లేకపోవడంతో తిరిగి కబ్జాకు గురవుతున్నాయి. కార్యాలయంలో ప్రధానంగా ఆర్ఐ, సర్వేయర్ తదితర పోస్టులు ఖాళీగా ఉండటంతో ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ భూములపై పర్యవేక్షణ చేయలేకపోతున్నాం. నత్నాయిపల్లిలో ఎన్నోసార్లు సూచికలు ఏర్పాటు చేసినా తొలగిస్తున్నారు. తిరిగి ఏర్పాటు చేయిస్తాం. ఆక్రమణకు యత్నించగా హద్దులు తొలగించాం. అన్నింటినీ స్వయంగా పరిశీలిస్తాం. ఆక్రమణలకు గురైతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. సూచిక బోర్డులు ధ్వంసమైతే కొత్తవాటిని ఏర్పాటు చేయిస్తాం.

# జిల్లా చెరకు సరిహద్దు దాటింది..!



జహీరాబాద్: జిల్లాలోని చక్కెర పరిశ్రమ యాజమాన్యాల తీరుతో విసుగు చెందిన కొందరు తమ పంటను ఇతర ప్రాంతాలకు తరలించడంతో స్థానిక చెరకు గానుగ లక్ష్యం నెరవేరలేదు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన చెరకు సీజన్ ఇటీవలే ముగియగా.. జిల్లాలోని 40 శాతం చెరకు ఇతర ప్రాంతాలకు తరలినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. విత్తు నాటినప్పటి నుంచి బిల్లులు తరలించి గానుగ పూర్తయ్యే వరకు కంటిమీద కునుకు ఉండటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిసార్లు ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం, మరికొన్ని సార్లు చక్కెర మిల్లు యాజమాన్యాల నిర్లక్ష్యమే కారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు. కొందరు అన్నదాతలు ఇబ్బందులను తట్టుకోలేక చెరకుకు బదులు వేరే పంటల వైపు మళ్లుతున్నారు. జహీరాబాద్‌నే ఎక్కువ ప్రభావం: జిల్లాలో గణపతి, ట్రైడెంట్ చక్కెర పరిశ్రమలున్నాయి. ఈ సంవత్సరం 12,600 మంది రైతులు 30 వేల ఎకరాల్లో చెరకు పంట సాగు చేశారు. 12 లక్షల పైచిలుకు టన్నుల చెరకు ఉత్పత్తి అవుతుందని అధికారులు అంచనా వేశారు. రెండు పరిశ్రమల్లో కలిపి ఈ సీజన్‌లో 6.40 లక్షల టన్నుల చెరకు గానుగాడించారు. విత్తనం, రసం, ఇతర అవసరాలకు 1.50 లక్షల టన్నులు పోగా, 3.50 లక్షల టన్నుల పైచిలుకు పంట కర్ణాటక, మహారాష్ట్రలోని పరిశ్రమలకు తరలినట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. జహీరాబాద్ ప్రాంతం నుంచే ఎక్కువ చెరకు బయటికి వెళ్లింది. ట్రైడెంట్ పరిశ్రమలో నాలుగు లక్షల టన్నుల క్రషింగ్ లక్ష్యం కాగా, కేవలం 2.55 లక్షల టన్నులు మాత్రమే గానుగాడించారు. గణపతి పరిశ్రమలో 4.50 లక్షల టన్నులు గానుగ లక్ష్యం కాగా.. 3.84 లక్షల టన్నుల చెరకు క్రషింగ్ చేశారు. ట్రైడెంట్ పరిశ్రమ నవంబరులో చెరకు గానుగ ప్రారంభించి.. ఫిబ్రవరి 17న ముగించింది. గణపతి పరిశ్రమ ఈ నెల 3 నుంచి క్రషింగ్‌ను నిలిపేసింది. ఈ రెండు కలిపి జిల్లాలోని రైతులకు ఇంకా రూ.69 కోట్లు చెల్లించాల్సి ఉంది. ట్రైడెంట్‌లో టన్ను ఒక్కంటికి రూ.3,270 చొప్పున 2.55 లక్షల టన్నులకు రూ.88 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ.54 కోట్లు చెల్లించింది. రూ.29 కోట్ల బిల్లులు ఇవ్వాల్సి ఉంది. గణపతి పరిశ్రమలో టన్ను ఒక్కంటికి రూ.3,477 చొప్పున మొత్తం 3.84లక్షల టన్నులకు రూ.132 కోట్లు ఇవ్వాల్సి ఉండగా.. ఇప్పటి వరకు రూ.92 కోట్లు చెల్లించింది. రూ.40కోట్లు బకాయిలున్నాయి. రైతులు, పరిశ్రమల నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ సీజన్‌లో చెరకు గానుగ ప్రశాంతంగా ముగిసింది. పరిశ్రమల యాజమాన్యంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ రైతులకు సకాలంలో బిల్లులు ఇప్పించేందుకు కృషి చేస్తున్నాం. రైతులకు ఇవ్వాల్సిన బిల్లులకు సరిపడా చక్కెర, మొలాసిస్ నిల్వలు పరిశ్రమల్లో ఉన్నాయి. బిల్లులు చెల్లిస్తేనే వాటి అమ్మకాలకు అనుమతి ఇస్తాం. రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే ఫిర్యాదు చేయాలి.

# ఆయకట్టులో మేజర్ సమస్యలు



నడిగూడెం:సాగర్ ఎడమ కాల్వకు అనుబంధంగా నల్గొండ, సూర్యాపేట జిల్లాల పరిధిలోని ఆయకట్టులో 18 మేజర్ కాల్వలున్నాయి. వీటి కింద 1.36 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. క్షేత్ర స్థాయిలో సాగర్ ఆయకట్టు పరిధిలో రైతులకు సాగునీరు అందించడంలో మేజర్ కాల్వలు కీలక భూమిక పోషిస్తున్నాయి. సాగర్ ఎడమ కాల్వ పరిధిలో 0 కి.మీ. నుంచి సూర్యాపేట జిల్లా పరిధిలోని 138.7 కి.మీ. వరకు ఉన్న ఆయకట్టు భూములకు సాగునీరు అందించేందుకు సాగర్ ఎడమ ప్రధాన కాల్వకు అనుబంధంగా మేజర్ కాల్వలను ఏర్పాటు చేశారు. ఈ కాల్వల్లో ఒక్కో దాని పరిధిలో 5వేల ఎకరాల నుంచి 12 వేల ఎకరాల వరకు సాగునీరు అందించేలా నిర్మాణం చేపట్టారు. దశాబ్ద కాలం నుంచి మేజర్ కాల్వలు మరమ్మతులకు నోచుకోవడం లేదు. ఫలితంగా కాల్వల్లో పూడిక, కంపచెట్ల మయంగా మారి, చివరి భూముల వరకు సాగునీరు అందడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాగర్ కాల్వల నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన మేజర్ కాల్వలకు మరమ్మతులు చేపట్టకపోవడంతో పలు చోట్ల కాల్వ కట్టలు కోతకు గురై, బలహీనంగా మారాయి. స్థిరీకరించిన ఆయకట్టు భూములకు సాగునీరు అందించేలా కాల్వలను డిజైన్ చేసినప్పటికీ నిర్ధారించిన మోతాదులో సాగునీరు విడుదల చేస్తే కాల్వలు పలు చోట్ల కట్టలు తెగిపోతున్నాయి. దీంతో అధికారులు నీటి విడుదల సామర్థ్యం తగ్గించడంతో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందడం లేదు. మరి కొన్ని చోట్ల అక్రమంగా ఏర్పాటు చేసిన పంపు మోటార్లతో సాగునీటిని వినియోగించడం వల్ల చివరి భూములకు సాగునీరు అందని పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో మేజర్ కాల్వలు, డిస్ట్రిబ్యూటరీ కాల్వలను నిర్వహించేందుకు సాగునీటి సంఘాలను ఏర్పాటు చేశారు. వీటి ఆధ్వర్యంలో కాల్వల నిర్వహణ మరమ్మతులు చేపట్టేవారు. గత ప్రభుత్వాలు సాగునీటి సంఘాలను రద్దు చేయడంతో వీటి పర్యవేక్షణ ప్రశ్నార్థకంగా మారింది. కాల్వల నిర్వహణ బాధ్యతను సాగునీటి పారుదల శాఖ అధికారులకు అప్పగించినప్పటికీ క్షేత్ర స్థాయిలో సిబ్బంది లేక, పర్యవేక్షణ కొరవడి, మేజర్ కాల్వల పరిధిలో స్థిరీకరించిన ఆయకట్టులో సగం భూములకు సాగునీరు అందని పరిస్థితులు నెలకొన్నాయి. నడిగూడెం మండల పరిధిలోని పాలవరం మేజర్ కాల్వను రైతులే ఏటా విరాళాలతో కాల్వల పూడిక, కంపచెట్ల తొలగింపు పనులు చేపడుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని మేజర్ కాల్వల మరమ్మతు పనులకు నిధులు కేటాయించి ఈ వేసవిలో పనులు చేపట్టి, పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఎడమ కాల్వల పరిధిలోని మేజర్ కాల్వల మరమ్మతులకు నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపాం. ఈ సీజన్‌లో మేజర్ కాల్వల పరిధిలో తూములు, షట్టర్ల మరమ్మతు పనులు చేపట్టాం. నిధులు మంజూరైతే పూర్తి స్థాయిలో మరమ్మతు పనులు చేపడతాం.

# పెరగనున్న పర్యాటకం


నర్సాపూర్: అటవీ పరిసరాల్లో సురక్షితంగా ఉంటూ అనేక రకాల వృక్షాల గాలి, వివిధ జంతువుల శబ్దాలు, ఉనికిని ఆస్వాదిస్తూ సహజత్వానికి దగ్గరగా ఉండేందుకు ఎక్కడెక్కడ అవకాశాలున్నాయని పర్యాటకులు పరిశీలిస్తుంటారు. వారి అభిరుచికి అనుగుణంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఆధునిక హంగులతో కుటీరాలు నిర్మించారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని పట్టణ ఉద్యానంలో సందర్శకులను ఆకట్టుకునేలా కోట్ల రూపాయలతో ఐదు కుటీరాలు నిర్మించారు. అటవీ శాఖ ఉన్నతాధికారులు విడిది చేసేందుకు వీలుగా అతిథి గృహాలు, వంట గది, భోజనశాల, రిసెప్షన్ గదులను, నీటి ట్యాంకును నిర్మించారు. ఇందుకు సంబంధించిన పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. ప్రైవేటులో నిర్వహించే రిసార్ట్స్‌ను తలదన్నేలా అన్ని హంగులు ఉంటాయి. అత్యాధునిక డిజైన్లు, వసతులు అందంగా రూపుదిద్దుతున్నారు. సకాలంలో పనులన్నీ పూర్తయితే వచ్చే నెలలో ప్రాంరంభిస్తారు. పర్యాటకుల ఆసక్తి, అభిరుచిని దృష్టిలో పెట్టుకుని వారు అడవిలో కుటుంబంతో పాటు రాత్రిపూట నిద్రించేలా, హాయిగా గడిపేందుకు నర్సాపూర్ పట్టణ ఉద్యానంలో కుటీరాలకు సొకులు అద్దుతున్నారు. రూ.20 కోట్లను వ్యయం చేసి ఏర్పాటు చేసిన పట్టణ ఉద్యానాన్ని సీఎం కేసీఆర్ చేతుల మీదుగా 2020 జూన్‌లో అందుబాటులోకి తీసుకొచ్చారు. పచ్చని అడవుల అందాలు, ఆహ్లాదకర వాతావరణంలో సందర్శకులను ఇక్కడి ఉద్యానం నెలకొంది. జంట నగరాల నుంచి, పొరుగు జిల్లాల నుంచి పర్యాటకుల తాకిడి అధికంగా ఉంటుంది. అటవీ అధికారులు తమ కుటుంబంతో ఇక్కడకు వచ్చి ఉ



ండటానికి ప్రత్యేక ఏర్పాట్లున్నాయి. ఏడాదిన్నర క్రితం నిర్మాణాలు ప్రారంభించగా ఆగుతూ సాగుతూ దాదాపు పూర్తి కావస్తున్నాయి. నర్సాపూర్ రాయరావు చెరువు నీటికి అత్యంత సమీపంలో వీటిని నిర్మించారు. కుటీరాల్లో ఉండి రాత్రిపూట అద్దాలతో కూడిన తలుపుల లోపల నుంచి అటవీ ప్రాంతాన్ని, చెరువును వీక్షించేలా, వన్యప్రాణుల సంచారాన్ని గమనించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడ రాత్రిపూట గడపటమనేది జీవితంలో చిరస్థాయిగా, మరచిపోలేని అనుభూతిగా నిలిచిపోతుంది. ఒక్కో కుటీరానికి రూ.9 లక్షలు చొప్పున వెచ్చించారు. గోడలు, కప్‌బోర్డు, మంచాలు, ఫర్నీచర్, శౌచాలయాలు ఆకర్షణీయంగా, సౌకర్యవంతంగా ఆధునికంగా ఉన్నాయి. పనులకు నిష్ణాతులైన పనివారిని ఇతర రాష్ట్రాల నుంచి రప్పించారు.

# అతివల ఆరోగ్యానికి భరోసా

మిర్యాలగూడ:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్న 'ఆరోగ్య మహిళ' కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 13 ఆసుపత్రులను ఎంపికచేశారు. ఆయా ఆసుపత్రులలో మహిళలకు అవసరమైన అన్నిరకాల వైద్య పరీక్షలు చేసేందుకు వైద్యఆరోగ్యశాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రతి మంగళవారం ఈ పరీక్షలు నిర్వహిస్తారు. ఇప్పటికే ఎంపిక చేసిన ఆసుపత్రుల వైద్యాధికారులకు శిక్షణ పూర్తయింది. సిబ్బందికి త్వరలో శిక్షణ ఇవ్వనున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఈనెల 8 నుంచి ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో ఆయా పరీక్షలు ప్రారంభిస్తారు. అనారోగ్య సమస్యలు గుర్తించిన వారిని మెరుగైన సౌకర్యాలు ఉన్న ఆసుపత్రులకు పంపి ఇతర వైద్య పరీక్షలు చేయనున్నారు. ఈ ఆసుపత్రులకు ప్రత్యేక అధికారులను నియమించారు. మహిళలు సాధారణంగా ఎదుర్కొనే 8 రుగ్మతలకు సంబంధించి స్క్రీనింగ్, వైద్య పరీక్షలు, చికిత్సలపై వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. నల్గొండ జిల్లాలో నిడమనూరు, వేములపల్లి, డిండి, మర్రిగూడ, కట్టంగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతోపాటు నల్గొండ మాన్యంచల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. యాదాద్రి జిల్లాలో బీబీనగర్, గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు. సూర్యాపేట జిల్లాలో నేరేడుచర్ల, త్రిపుర



వరం, పెన్‌పహాడ్, నూతనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు సూర్యాపేట అంబేడ్కర్‌నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం. ఓరల్, సర్వేకల్,రొమ్ము కేన్సర్ల స్క్రీనింగ్, అవసరమైన వారికి వైద్యం, పరికరాలు, మహిళా రేడియోగ్రాఫర్లు, స్టాఫ్ నర్సులు, రేడియాలజిస్టులు సిద్ధంగా ఉండేలా చర్యలు. నెలసరి సమస్యలపై పరీక్షలు చేసి వైద్యం అందిస్తారు. సంతాన సమస్యలపై ప్రత్యేకంగా పరీక్షలు చేసి అవగాహన కలిగిస్తారు. అవసరమైనవారికి అల్ట్రాసౌండ్ పరీక్షలు చేస్తారు. మహిళలకు వైద్య పరీక్షలు చేసేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాట్లు చేస్తున్నాం. గ్రామాల్లో మహిళలను చైతన్య పరిచి వైద్య పరీక్షలు చేయించుకునేలా ఆశ, ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నాం.

# మంట రాజుకుంటే.. ఆర్పే మార్గమేది?



నిర్మల్,: అగ్నికి ఆహుతైతే మిగిలేది బూడిదే. విద్యుదాఘాతం, అజాగ్రత్తతో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ. ప్రమాదాలు చోటు చేసుకున్న సందర్భాల్లో అగ్నిమాపక శకటాలు సమయానికి రాకపోతే భారీ నష్టం వాటిల్లే ప్రమాదముంది. నివాస గృహాల్లో, పాఠశాలలు, ఆసుపత్రులు, గోదాముల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేయకపోతే అంతా బుగ్గిపాలవుతోంది. జిల్లాలో జనాభా విస్తరిస్తున్నా.. అందుకను గుణంగా కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదు. నిర్మల్, భైంసా, ఖానాపూర్ అగ్నిమాపక కేంద్రాల్లో సిబ్బంది కొరత వేధిస్తోంది. వేసవి కాలం మొదలుకావడంతో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. నిర్మల్ పరిధిలో సారంగాపూర్, మామడ మండల పరిధిలో పదుల సంఖ్యలో తండాలు ఉన్నాయి. కొన్నిచోట్లకు వాహనం వెళ్లడం కష్టమే. ఇలాంటి ప్రాంతాలకు మినహాయిస్తే ఇతర ప్రాంతాలకు రహదారులున్నా.. ఉన్న ఒకే వాహనంతో పూర్తిస్థాయి సేవలు అందించడం కష్టం. ఒక మిస్ట్ బుల్లెట్ (ద్విచక్రవాహనం) ఉంది. నిర్మల్ ప్రాంతంలో ఏక కాలంలో రెండు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు పరిస్థితి ప్రశ్నార్థకమే. ఆ సమయంలో భైంసా నుంచి 40 కిలోమీటర్లు, ఖానాపూర్ నుంచి 35 కి.మీ. ఇచ్చోడ నుంచి 55 కిలోమీటర్ల దూరం నుంచి ఫైరింజన్లు రావాల్సి ఉంటుంది. ఇక్కడ అదనంగా సిబ్బందిని నియమిస్తే ఒకేసారి రెండు ప్రమాదాలు జరిగితే వెంటనే చేరుకుని అక్కడున్న ప్రమాద పరిస్థితులను అదుపులోకి తీసుకరావచ్చు. భైంసాలో పత్తి జిన్నింగు మిల్లులూ ఎక్కువే. ఇక్కడ ఒక అగ్నిమాపక వాహనం, మిస్ట్ బుల్లెట్ ఉంది. ఒకే సమయంలో రెండు ప్రమాదాలు జరిగినా.. భైంసాతో పాటు ఇతర ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించినా ఈ వాహనం వెళ్లాలంటే దూరభారం ఎక్కువే. అదనంగా మరో వాహనం, అదనంగా సిబ్బందిని నియమించాల్సిన అవసరముంది. ఖానాపూర్‌లోని రైతు విశ్రాంతి భవనంలో కార్యాలయం ఉంది. వివిధ ప్రాంతాల నుంచి డ్రైవర్లు డిప్యూటేషన్ ప్రాతిపదికపై వచ్చిన ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరికి తగిన వసతి, వాహనం నిల్వ చేసేందుకు సౌకర్యాల్లేవు. ఈ కేంద్రం పరిధిలో అటవీ ప్రాంతం, గిరిజన ప్రాంతాలు ఎక్కువగా ఉంటాయి. రహదారులు పూర్తిస్థాయిలో అనువుగా లేవు. ఫలితంగా ప్రమాద సమయంలో వాహనం సకాలంలో చేరుకోవడం కాస్త కష్టమే. ఇక్కడ ఒక అగ్నిమాపక వాహనం ఉంది. ఇక్కడున్న నీటి మోటారు ద్వారా వాహనంలో నీరు నింపుతున్నారు.

# పర్యవేక్షణ లేక తగ్గుతున్న ప్రసవాలు



నర్సంపేట: నర్సంపేట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య తగ్గుతోంది. ఆసుపత్రి సూపరింటెండెంట్ ఉదాసీనత.. కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ.. మహిళా వైద్యురాళ్ల పంచాయతీ కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏడాదికి పైగా ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది మధ్య గొడవలు జరగడం సాధారణమైంది. ఆసుపత్రి వరకే పరిమితమైన పంచాయతీ ఇటీవల రచ్చకెక్కింది. మహిళా వైద్యురాళ్ల గలాటాపై జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థల) అశ్విని తానాజీ వాకడే విచారణ నిర్వహించారు. గతంలో ఇద్దరు మహిళా వైద్యులున్నప్పుడు జరిగిన కాన్పుల కంటే ప్రస్తుతం ముగ్గురు మహిళా వైద్యురాళ్లున్నా తగ్గడం గమనార్హం. జిల్లాల పునర్విభజనకు ముందు ఇక్కడి ఆసుపత్రిలో ఇద్దరు మహిళా వైద్య నిపుణులున్నప్పుడు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏరియా ఆసుపత్రులతో పోటీపడి వైద్యం అందించేవారు. ప్రసవాల్లో అప్పట్లో నర్సంపేట ఆసుపత్రి మొదటి స్థానం పొందగా అప్పటి కలెక్టర్ వాకాటి కరుణ ఆసుపత్రి వైద్యులను అభినందించారు. ఇందులో ఇద్దరు రెగ్యులర్ వైద్యులు కాగా ఒకరు ఒప్పంద పద్ధతిలో పని చేస్తున్నారు. ముగ్గురు మహిళా వైద్యురాళ్ల మధ్య తరుచూ ఏదో ఒక గొడవ జరుగుతోంది. ఆసుపత్రిలో జరిగే సంఘటనలు కుటుంబ సభ్యులకు చెప్పి వారిని ఆ సుపత్రికి తీసుకొచ్చి అడిగిస్తుండటంతో తోటి వైద్యులు, సిబ్బంది, రోగులకు కొంత అసౌకర్యం కలుగుతోంది. సూపరింటెండెంట్ గదికెళ్లి పంచాయతీపై నిలదీసినట్లు సమాచారం.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి...

నారాయణపేట : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫమైందని పీఆర్టీయూ కొమురం భీమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాష్ పేర్కొన్నారు. నారాయణపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల, బాలికల, మార్కెట్ లైన్, పీహెచ్ ఈఎస్ పాఠశాలను సందర్శించి పీఆర్టీయూ టీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని కోరారు. పీఆర్టీయూ నాయకులు జనార్దన్‌రెడ్డి, వాణి శ్రీ, జహీరుద్దిన్, సుదర్శన్, హెచ్‌ఎంలు శ్రీనివాస్, నాజరీన్ బేగం, శశికుమార్, హానీఫ్ పాల్గొన్నారు. అదే విధంగా మక్తల్ మండల శాఖ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పీఆర్టీ యూ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, గౌరవాధ్యక్షు డు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పీఆర్టీయూ మండ లాధ్యక్షుడు పటేల్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి శ్రీనివాసరావు, సభ్యులు ప్రకాష్, నాయకులు గోపా ల్‌రెడ్డి, శేఖర్, వెంకటేష్, రాజు, ప్రకాష్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర బహుజన క్లాస్ టీచర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ ఎస్ విజయ్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మక్తల్ పట్టణంలోని ఆయా పాఠశాలలు, గురుకుల పాఠ శాలల్లో ప్రచారం నిర్వహించారు. దామరగిద్ద, హైస్కూల్, కేజీబీవీ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలను మండలంలోని స్టేట్ టీం సభ్యులు పీ ఆర్టీయూ మండల నాయకులు సందర్శించి ఉపా? ధ్యాయులను కలసి ప్రచారం నిర్వహించారు. పీఆర్టీ యూ మండల నాయకులు సత్యనారాయణ, విశ్వనాథ్, శంబులింగం ఉన్నారు.

ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని ఎమ్మెల్సీ టీ రాష్ట్ర భాషోపాధ్యా య సంస్థ అభ్యర్థి విజయ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ఎన్నికల ప్రచారం అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం జీవో 317 ద్వారా ఉపాధ్యాయులను ఇతర జిల్లాలకు బదిలీ చేయడంతో నరక యాతన అనుభవిస్తున్నార ని, జిల్లా స్పౌజ్ కేసులకు సంబంధించి బదిలీల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**